ప్రజాశక్తి

గురువారం 31 ఆగస్టు 2023 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా





విజయవాడ బీసెంట్ రోడ్లో సమరభేరీ దృశ్యం; కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నేతలు వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు

ప్రజలపై భారాలను సహించేది లేదు

సిపిఎం సమర భేరీల్లో నేతల హెచ్చరిక


ప్రజాశక్తి - విజయవాడ,

గన్నవరం : మోడీ తొమ్మిదేళ్ల పాలనలో వంట గ్యాస్ ధర రూ.800 పెంచి ఇప్పుడు రూ.200 తగ్గించడం ఎన్నికల ఎత్తుగడ మాత్రమేనని పలువురు సిపిఎం నేతలు విమర్శించారు. గ్యాస్ సిలిండర్ ధరను రూ.400లకు సిలిండర్ తగ్గించాలని డిమాండ్ చేశారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఎం చేపట్టిన 'సమరభేరి' బుధవారం ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాలో విస్తృతంగా సాగింది. విజయవాడ బీసెంట్ రోడ్లో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, ప్రభాకరరెడ్డి, గన్నవరం మండలం ముస్తాబాద గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పాలకుల విధానాలపై ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. సంతకాలు సేకరించారు. ధరల పెరుగుదలకు, నిరుద్యోగ సమస్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు, పన్నులు పెంచి ప్రజలపై మోయలేని విధంగా భారాలు వేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకులు ధరలు పెంచి కార్పొరేట్ల ఖజానా నింపుతున్నారని అన్నారు. కార్పొరేట్ల దోపిడీ, పాలకుల అవినీతి ఫలితంగానే ప్రజలపై విద్యుత్ భారాలు పడుతున్నాయన్నారు. దళితులకు, గిరిజనులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అని చెప్పి ఆచరణలో అనేక కుంటిసాకులు చెబుతూ ఎగనామం పెడుతున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు.



ముస్తాబాదలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

గద్దెనెక్కింది మొదలు ప్రజావ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేదలపై పన్నులు భారాన్ని మోపుతున్నదని పేర్కొన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకు అనుమతి ఇచ్చేదిలేదని బెదిరిస్తోందన్నారు. ఈ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మోడీకి భజన చేస్తూ ఆ విధానాలనే (మిగతా 6లో)



ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమైన ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుమన్

హెల్త్ కార్డులపై ఉద్యోగులకు పూర్తి స్థాయి వైద్యం


ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ సుమన్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : ప్రైవేటు ఆసుపత్రులలో హెల్త్‌కార్డులపై వైద్య సహాయం అందించడంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు, పూర్తి స్థాయిలో చికిత్సలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జె. సుమన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డు (ఇహెచ్ఎస్)పై అందిస్తున్న వైద్య సహాయంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆయన తన కార్యాలయంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సుమన్ మాట్లాడుతూ జిల్లాలో 106 ప్రైవేటు ఆసుపత్రులతోపాటు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, (మిగతా 6లో)

పారిశ్రామిక ప్రగతి శూన్యం

- అరకొరగానే పరిశ్రమల ఏర్పాటు
- రూ.3,823 కోట్లతో 283 దరఖాస్తులు
- సింగిల్ విండోలో 268లకు అనుమతి
- ఒక్కటీ సరిగా ఏర్పాటుకాని వైనం
- మల్లవల్లిలో ఇథనాల్ ఫ్యాక్టరీకి భూ కేటాయింపు
- రూ.206 కోట్లతో స్వయం ఉపాధి పొందిన యువత

మల్లవల్లి పారిశ్రామిక పార్క్



ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

'పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేశాం. ప్రయివేటు కంపెనీలతో పెట్టుబడుల ఒప్పందాలు కుదుర్చుకున్నాం. సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు ఇచ్చాం. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం" అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటి మూటలుగానే మారుతున్నాయి. వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని ప్రభుత్వాలు చెబుతుంటే ఆచరణలో వందల కోట్లు కూడా దాటడం లేదు. ఉపాధి అరకొరగానే ఉంటోంది. దీంతో పారిశ్రామిక రంగంలో కృష్ణాజిల్లా ముందుకు వెళుతుందని ఆశించిన వారికి నిరాశే మిగులుతోంది.

కృష్ణాజిల్లాలో 2022 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు సింగిల్ విండో విధానంలో 283 పరిశ్రమల స్థాపనకు దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 268 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయి. వీటి ద్వారా రూ.3,823.48 కోట్ల పెట్టుబడులతో భారీ, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ ఒక్కటీ పట్టాలెక్కలేదు. 6,875 మందికి ఉపాధి లభిస్తుందని వేసిన అంచనాలు తారుమారయ్యాయి. వ్యవసాయరంగమే జిల్లాకు ప్రధాన ఆదాయ వనరుగా ఉంది. ఈ రంగంలో ఏర్పడిన సంక్షోభం, పంటల విధానంలో వస్తున్న మార్పుల కారణంగా రానురాను ఉపాధి తగ్గిపోతోంది. మరోపక్క ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ (మిగతా 6లో)

అగమ్యగోచరంగా టిడ్కో గృహాల నిర్మాణం

- రుణాలు మంజూరైతేనే పూర్తి
- బ్యాంకర్లను ఒప్పించడంలో ఉదాసీనత
- రూ.262 కోట్లకుగాను రూ.88 కోట్లే విడుదల

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లాలో టిడ్కో గృహాల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. నిర్మాణాలను ఎప్పటికి పూర్తి చేస్తారో, ఇళ్లను ఎప్పుడు లబ్ధిదారులకు పంపిణీ చేస్తారో అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా పనుల్లో పురోగతి లేదు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌తోపాటు మరో మూడు మున్సిపాలిటీల్లో మొత్తం11520 టిడ్కో గృహాలను నిర్మించి లబ్ధిదారులకు ఇవ్వాలని గతంలో నిర్ణయించారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో 6576, నందిగామ మున్సిపల్ పరిధిలో 240, జగ్గయ్యపేట పరిధిలో 3,168, తిరువూరు పరిధిలో 1536 గృహాలను నిర్మించి పట్టణ, నగర ప్రాంతాల్లోని లబ్ధిదారులకు అందించాలని గతంలో భావించారు. వీఎంసి పరిధిలో నిర్మించే ఇళ్లను ఏ, బి, సి, డి కేటగిరీలుగా విభజించారు. వీటిల్లో ఏ, డికి చెందిన గృహాలు 90 శాతం, బి, సి కేటగిరీకి చెందిన ఇళ్లు అంతకంటే తక్కువ శాతం పనులు చేపట్టారు. తక్కిన ప్రాంతాల్లో 80 కంటే తక్కువ శాతం పనులు చేపట్టినట్లు అధికారులు చెబుతున్నారు. నిధులు లేక పనులు ఆగిపోయినట్లు చెబుతున్నారు.

టిడ్కో గృహాల వివరాలు

మున్సిపాలిటీ పేరు	గృహాల సంఖ్య
విజయవాడ (వీఎంసి	6,576
నందిగామ	0,240
జగ్గయ్యపేట	3,168
తిరువూరు	1,536
మొత్తం	1,1520

కీలకంగా మారిన రుణాలు

బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని టిడ్కో గృహాల నిర్మాణాలను చేపట్టాలనేది ప్రభుత్వ ఆలోచన. దీంతోపాటు లబ్ధిదారుల వాటా కింద కొంత మొత్తంలో కట్టించుకోవాలని నిర్ణయించారు. దానికి అనుగుణంగానే ఇది వరకే లబ్ధిదారులు తమ వాటాను చెల్లించారు. 365 చదరపు అడుగుల సింగిల్ బెడ్ రూమ్ ఇంటికి లబ్ధిదారులు తమ వాటా కింద రూ.25వేల చొప్పున చెల్లించగా, బ్యాంకుల నుంచి రూ.3.15లక్షలు రుణం కింద తీసుకోవాలని నిర్ణయించారు. అదేవిధంగా 435 చదరపు అడుగుల డబుల్ బెడ్‌రూం ఇంటికి లబ్ధిదారులు తమ వాటా కింద రూ.50వేల చొప్పున చెల్లించగా, బ్యాంకుల నుంచి రూ.3.65 లక్షల వరకు రుణం కింద తీసుకోవాలని నిర్ణయించారు. అయితే వీఎంసితోపాటు నందిగామ, జగ్గయ్యపేట, తిరువూరుల్లో నిర్మించ తలపెట్టిన మొత్తం 11520 టిడ్కో గృహాలకుగాను 7536 ఇళ్లకు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవాలని భావించారు. ఆమేరకు జిల్లాలోని సుమారు 13 జాతీయ బ్యాంకులను సంప్రదించారు. ఈమేరకు దాదాపు రూ.262 కోట్ల వరకు రుణాల కింద బ్యాంకులు మంజూరు చేయాల్సి ఉంది. కానీ పూర్తి స్థాయిలో మంజూరు చేయలేదు. కేవలం 3654 ఇళ్లకు గాను రూ.88.36 కోట్ల రుణాలను విడుదల చేశాయి. అంటే దాదాపు 3,882 గృహాలకు సంబంధించి రూ.173.64 కోట్ల రుణాలు విడుదలకు నోచుకోలేదు.

ప్రభుత్వం ఉదాసీనత

రుణాల అంశంలో అటు ప్రభుత్వం, ఇటు మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. బ్యాంకులను ఒప్పించి ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన రుణాలను విడుదల చేయించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉంది. ఆ మేరకు బ్యాంకులపై ఒత్తిడి తేవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కానీ బ్యాంకర్లపై ఒత్తిడి తేవడంలోగానీ, వారిని ఒప్పించి రుణాలు మంజూరు చేయించడంలో కానీ ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకోవడం లేదని అంటున్నారు. పూర్తి స్థాయిలో రుణాలు మంజూరైతే ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయలేమని టిడ్కో అధికారులు చెబుతున్నారు.



మానసిక వికలాంగులకు అన్నదానం

ప్రజాశక్తి మైలవరం : మైలవరం లయన్స్ క్లబ్ ట్రెజరర్ తిమ్మన దినేష్ బాబు మాతృమూర్తి వెంకటరమణ జ్ఞాపకార్థం స్థానిక భవిత సెంటర్లోని మానసిక వికలాంగ విద్యార్థులకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా కూల్ హాట్ వాటర్ ప్యూరిఫైడ్ సిస్టమ్‌ను ఎంఇఒ బాలు, కటారి ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో వికలాంగ విద్యార్థుల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మైలవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ లేళ్ల ఏడుకొండలు, సెక్రటరీ చలువాది గుప్తా హరీష్ కుమార్, లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్రజాశక్తి మైలవరం : మైలవరంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మైలవరం దేవుని చెరువులో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రహదారులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం బందర్ రోడ్డులోని సిసి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

నియామకం

ప్రజాశక్తి వత్సవాయి : జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభాను సహకారంతో ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వత్సవాయి గ్రామానికి చెందిన గాదేల రామారావు, కార్యదర్శిగా జగ్గయ్యపేట పట్టణం విలియంపేటకు చెందిన చెరుకుమల్లి రాంబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా బుధవారం స్వగహంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు సామినేని ఉదయభానుని మర్యాదపూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు.

మైలవరం విద్యార్థినికి బహుమతి

ప్రజాశక్తి మైలవరం : గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయిలో నిర్వహించిన వక్తృత్వ పోటీలలో మైలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పసుపులేటి దామిని సరయు తతీయ స్థానం సాధించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సరళ కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా తతీయ స్థానం సాధించిన దామినేని కళాశాల సిబ్బంది విద్యార్థి విద్యార్థులు అభినందించారు.

ఫుట్‌బాల్ విజేత అనంతపురం



విజేతగా నిలిచిన జట్టు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : బాలుర సబ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ ప్రథమ స్థానాన్ని అనంతపురం జిల్లా కైవశం చేసుకోగా ద్వితీయ స్థానంలో సత్యసాయి జిల్లా నిలిచింది. నగరంలోని ఆంధ్రా లయోలా కళాశాల ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో గత రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి ఫుట్‌భాల్ పోటీలు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. ఇందులో విశాఖ జిల్లా మూడవ స్థానం సాధించింది. హెూరా హెూరీగా జరిగిన పోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలకు ఫుట్‌బాల్ అసోసియేషన్ నిర్వాహకులు బహుమతులు అందచేశారు. ఈకార్యక్రమంలో పలువురు క్రీడాకారులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

మార్కెట్లోకి మెన్ ఆఫ్ ప్లాటినం ఆభరణాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ సంస్థ ' మెన్ ఆఫ్ ఫ్లాటినం ' ఆభరణాలను మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి కె.ఎం.కె. రాజశేఖర్ తెలిపారు. ప్లాటినం అంటే శాశ్వతమైన అరుదైన లక్షణాలకు అద్దం పడుతుందన్నారు. ఆరు ఆకర్షణీయమైన డిజిటల్ ఫిల్మ్‌లు, టెలివిజన్ ద్వారా ప్లాటినం ఆభరణాలను విస్రృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రముఖ క్రికెటర్ సూర్య కుమార్‌ను ప్రచారానికి ఎన్నుకుననట్లు పేర్కొన్నారు. ఏ మినిట్ విత్ మెన్ ఆఫ్ ప్లాటినమ్ అనే సిరీస్ ద్వారా విస్రృత స్థాయిలో ప్రాచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు.

50వ డివిజన్లో వాటర్‌ట్యాంక్ ద్వారా నీరు



మంచినీటి ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న సత్యబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మూడు రోజులు వాటర్ పైప్‌లైన్ మరమ్మతు పనుల కారణంగా మహంతిపురం, 170 సచివాలయం పరిధిలో మంచినీరు సక్రమంగా అందకపోవటంతో ప్రజల ఇబ్బందులను 50వ డివిజన్ కార్పొటర్ బోయి సత్యబాబు అధికారులు దష్టికి తీసుకెళ్ళారు. ఈ నేపధ్యంలో బుధవారం సంబంధిత అధికారులు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించారు. మంచినీటి సరఫరాలో జరుగుతున్న ఇబ్బందులు దష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రత్యేక మార్గాల ద్వారా నీటి సరఫరా అందించేలా నగరపాలక సంస్థ అధికారులు ముందస్తు ప్రణాళికలతో వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయడం ద్వారా కనీసం తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయాప్రాంతాల్లో పాడైపోయిన బోరింగ్‌లను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తగిన సిబ్బందిని నియమించి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ బి.సత్యబాబు అధికారులను కోరారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని ప్రజలకు వాటర్ ట్యాంక్ ద్వారా మంచినీటిని దగ్గరుండి అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అభివద్ధి కమిటీ నాయకులు ఎ.శ్రీను, మజీద్, గోపి తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు సాయంత్రం నుండి మంచినీటి సరఫరా యధావిధిగా జరుగుతుందని వాటర్ సప్లై అధికారులు తెలియచేసినట్లు సత్యబాబు తెలిపారు.

దుర్గగుడిలో పవిత్రోత్సవాలు



పవిత్రోత్సవాల్లో పాల్గొన్న ఇఓ దుర్గాంబ, చైర్మన్ కర్నాటి రాంబాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం నందు 30వ తేదీ బుధవారం నుండి సెప్టెంబర్ 1 తేదీ వరకు దేవస్థానం నందు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ పవిత్రోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం 3 గంటలకు శ్రీ అమ్మవారికి సుప్రభాతం, స్నపనాభిషేకం, అనంతరం ప్రాతః కాలార్చన నిర్వహించిన తదుపరి ఉదయం గం. 9.00 ల నుండి భక్తులకు దర్శనము అనుమతించడం జరిగింది. అనంతరం వైదిక కార్యక్రమాలలో భాగంగా ఆలయ వైదిక సిబ్బంది, అర్చకులచే విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం, మండపారాధన, అగ్నిప్రతిష్టాపన, సర్వప్రాయశ్చిత్త విధులు నిర్వహించి తదుపరి శ్రీ అమ్మవారు, స్వామివారు మరియు ఉపాలయంలోని దేవతలకు శాస్త్రోక్తంగా పవిత్ర మాలాధారణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు, వేదపండితులు, అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానానికి ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనం విరాళం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లెశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానానికి ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారైన క్వాంటం ఎనర్జీస్ లిమిటెడ్, హైదరాబాద్ (కుశలవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్) సంస్థ వారు బుధవారం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందజేశారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్య నిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబను బుధవారం కలిసి వారి సంస్థకు చెందిన సుమారు లక్షా పది వేల రూపా యలు విలువ గల బిజినెస్ అను మోడల్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాన్ని శ్రీ అమ్మవారి దేవస్థానానికి విరాళంగా అందచేశారు.

భక్తుల విశ్రాంతి భవనానికి శంకుస్థాపన


ప్రజాశక్తి - పెనుగంచిప్రోలు : స్థానిక శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో దాతలు సహాయసహకారాలతో నూతనంగా నిర్మించనున్న భక్తుల విశ్రాంతి మందిర భవనానికి బుధవారం ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు చైర్మన్ చెన్న కేశవరావు, దాతలచే భూమి పూజ చేశారు. ఈ భవన నిర్మాణానికి హైదరాబాదు, ఎల్.బి.నగర్‌కు చెందిన అమ్మవారి భక్తులు చిన్నం యాగయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు నరేష్, వారి అల్లుడు టి.శ్రీనివాసరావు ఆలయ కార్యనిర్వహణాధికారి డిప్యూటి కలెక్టర్ కె.రమేష్ నాయుడు పలుమార్లు అడిగిన మేరకు ఆలయం వద్ద వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సాధారణ భక్తుల విశ్రాంతి కొరకు 70 లక్షలతో ధర్మసత్రం భవనాన్ని నిర్మించేందుకు ముందుకు వచ్చి గతం లోనే అంగీకారం తెలిపారు. ఈ మేరకు శ్రావణమాసం సందర్భంగా దాతలచే భూమిపూజా నిర్వహించారు.

న్యూ జనరేషన్ యూనిటీ సేవలు నిరూపమానం



ప్రజాశక్తి - వన్‌టౌన్ : న్యూ జనరేషన్ యూనిటీ అందిస్తున్న సేవలు నిరూపమానమని ప్రముఖ డాక్టర్ సమరం అన్నారు. బుధవారం న్యూ జనరేషన్ యూనిటీ ఆధ్వర్యంలో విజయవాడ, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఫౌండర్ గొడ్డంటి.సాయి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పేద,దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నటువంటి చిన్నారులకు ఆత్మీయ చేయూత అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ సమరం. పలువురు డాక్టర్స్ ద్వారా పది రకాల పౌష్టికాహారం పదార్థాలు గల న్యూట్రీషియన్ కిట్ ను సుమారు మూడు వందల మందికి (300) ఉచితంగా అందజేయడం జరిగింది. చిన్నారులకు రక్తపరీక్షలు జరిపి తగు ఆరోగ్య సూచనలు చేశారు.

గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు



జగ్గయ్యపేటలో గిడుగు జయంతి వేడుకల్లో గ్రంథాలయ సిబ్బంది

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి జయంతివేడుకలు స్థానిక ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ విచ్చేసి, గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకోవడం పరిపాటి అన్నారు. రాన్రానూ తెలుగు భాషలో తెలుగు పదాలు తగ్గిపోయి.. ఇంగ్లీష్ పదాలు చేరిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వేమన పద్యాలు, మాత భాషలో విద్యాబోధన అంశం మీద వక్తత్వ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు.

జగ్గయ్యపేట : రసమయి సాహితీ సమితి ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం గిడుగు వెంకట రామమూర్తి పంతులు 160వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సభకు అధ్యక్షత వహించిన రసమయి సాహితి సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. జగ్గయ్యపేట గ్రంథాలయ పరిపాలన అధికారి గ్రేడ్ 1 ఆలేటి ప్రభావతి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రాఖీ శుభాకాంక్షలు : వెలంపల్లి

ప్రజాశక్తి - వన్ టౌన్ : స్థానిక బ్రాహ్మణ వీధిలో గల మాజీ మంత్రి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాసరావు ఇంటిలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి రాఖీ పండుగ సందర్భంగా విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి డిప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ అవుతూ శైలజ రెడ్డి తదితర మహిళ కార్పొరేటర్లు వెల్లంపల్లి ఇంటికి విచ్చేసి సోదర భావంతో రాఖీ కట్టి వెలంపల్లి ఆశీస్సులు తీసుకున్నారు.

మరమ్మతులు

విజయవాడ : చిత్తరంజన్ గ్రేడ్-2 శాఖా గ్రంథాలయం సత్యనారాయణపురం శాఖా గ్రంథాలయంలో మౌలిక వసతులు, మిగిలిన మరమ్మతులు చేసేందుకు లో ఉమ్మడి కష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ టి.జె.పూర్ణమ్మ చేతుల మీదగా పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ పనులు త్వరలో ప్రారంభించి అప్పగిస్తారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి సాయం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మండలం జూపూడిలో ఇటీవల ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో కాలు కోల్పోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త నీలం సురేష్‌ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గన్నేప్రసాద్ (అన్నా) బుధవారం పరామర్శించారు. జూపూడిలోని నీలం సురేష్ ఇంటికి వెళ్ళిన అన్నా సురేష్‌ను పరామర్శించి ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నా సురేష్ కుటుంబానికి 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. సురేష్‌కు కృత్రిమ కాలు ఏర్పాటు చేస్తానని అందుకు అవసరమైన ఖర్చు కూడా తానే భరిస్తానని అన్నా హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - భవానీపురం : ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని పశ్చిమ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు చెప్పారు. బుధవారం స్థానిక 38వ డివిజన్‌లో శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు అధికారులు, నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ డివిజన్‌లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. తమ దష్టికి వచ్చిన అన్ని రకాల సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. డ్రైన్లు, మెట్లు అన్ని అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. దళవాయి సుబ్బరామయ్య స్కూల్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మినీ రైతుబజారు నిర్మించనున్నట్లు చెప్పారు.

పరామర్శ

ప్రజాశక్తి వత్సవాయి : ఇందుకుపల్లి గ్రామానికి చెందిన పెద్దపోగు సామెలు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను బుధ వారం పరామర్శించారు. కొండముచ్చుల దాడి లో సామెలు మృతిచెందిన విషయం తెలిసిందే. సిఎం జగన్మోహన్ రెడ్డి దష్టికి విషయాన్ని తీసుకువెళ్లి ఆర్థిక సహాయం అందేలా చేస్తానని వారి కుటుంబానికి హామీ ఇచ్చారు.

129వ ఉరుసు మహోత్సవం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణం బి.కాలనీ లోని హజరత్ షేక్ దావూద్ ఔలియా దర్గా 129వ ఉరుసు మహోత్సవం బుధవారం అడుగు ఘనంగా జరిగింది. బ్యాంక్ సెంటర్ ముజావర్ల ఇంటి నుండి గంధం ఊరేగింపుగా బి కాలనీ సెంటర్లోని దర్గాకు చేరింది. దర్గాలో సూఫీ మత గురువులు అల్తాఫ్ బాబా, ముజా వర్లతో కలిసి బాబా వారికి గంధమును సమర్పించారు. అన్నదాన ఏర్పాటు చేశారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో రహదారి భద్రతకు గట్టిగా చర్యలు చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూలై మాసంలో 74 ప్రమాదాలు జరుగగా అందులో 21 ప్రాణాంతక ప్రమాదాలు జరిగితే 24 మంది మతి చెందారని, 53 సాధారణ ప్రమాదాలు జరిగితే 76 మంది గాయపడ్డారన్నారు. గత నెలతో పోలిస్తే ప్రాణాంతక మరణాలు7 తగ్గాయని, 24 మంది అధికంగా గాయాల పాలయ్యారన్నారు. ప్రమాదాలు జరిగిన కేసులను విశ్లేషిస్తే ప్రధానంగా ఐదు ప్రాంతాలలో ఈ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీటిలో జాతీయ రహదారి-ఎన్ హెచ్ 65 మార్గంలో జుజ్జువరం గ్రామం, గంగూరు సెంటరు, కనుమూరు గ్రామం, కొనతనంపాడు క్రాస్ రోడ్, ఎన్ హెచ్ -216 మార్గంలో హుస్సేన్‌పాలెం గ్రామం వద్ద అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రాంతాలపై ప్రత్యేక దష్టి సారించి అక్కడ రహదారి భద్రతకు కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు. జుజ్జువరం గ్రామం వద్ద అండర్పాస్ ఏర్పాటుకు కొంత సమయం పడుతున్నందున ఆలోగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రంబుల్స్ వేయాలని గతంలోనే చెప్పినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే అక్కడ రంబుల్స్ ఏర్పాటు చేయాలని ఇకపై ఆ ప్రాంతంలో ఎట్టి పరిస్థితులలో ఏ ఒక్క ప్రమాదం జరగరాదని, ఏ ఒక్కరైనా మత్యువాత పడితే క్రిమినల్ కేసు పెడతామని జాతీయ రహదారి అధికారులను కలెక్టర్ హెచ్చరించారు. ఆ 5 ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు రబ్బర్ వేగ నిరోధకాలు వంటి ఏర్పాట్లు చేశాక రవాణా శాఖకు తెలపాలని, వారు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని ఆ ప్రాంతాలను ఒకసారి తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా సజావుగా ఉంటుందా లేదా పరిశీలించాలన్నారు. మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు పనితీరు మరింత మెరుగు పరుచుకోవలసిన అవసరం ఉందన్నారు. అనంతరం రహదారి భద్రత సంకేతాలు చిహ్నాలపై రవాణా శాఖ రూపొందించిన పుస్తకాలు, గోడపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి సీతాపతి, డి.ఎస్.పి మాధవరెడ్డి,జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ,, జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ దివాకర్, ఎంవిఐలు నాయక్, సిద్ధిఖ్, శ్రీనివాసు, సుబ్బారావు, సోనీ ప్రియ, ఆయేషా, సంగీతరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా అభివద్ధి : పరిశ్రమల ఏర్పాటుతోనే జిల్లా అభివద్ధి సాధ్యపడుతుందని, ఈ దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుతో పేదవారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపించడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్ ద్వారా భూములను కేటాయించడంతోపాటు పెట్టుబడి, వడ్డీ, విద్యుత్, అమ్మకపు పన్ను వంటి రాయితీలను ప్రభుత్వం కల్పిస్తోందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. చేతివత్తుల వారి అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం నూతనంగా రూపకల్పన చేసిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఒక మంచి పథకం అని, దీనిపై ప్రజల్లో విస్తత ప్రచారం కల్పించి, అర్హులను గుర్తించాలన్నారు.

గృహ నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి



గృహాలు పరిశీలిస్తున్న వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి శ్రీకాకుళం పరిసర ప్రాంత ప్రజలకు గోగినేని పాలెం వెళ్లే రహదారిలో ఇచ్చిన జగనన్న నివేశనా స్థలాలను ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న) బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు మాట్లాడుతూ ఈ లేఔట్ లో 200 మందికిపైగా లబ్ధిదారులకు నివేశనా స్థలాలు మంజూరు చేశారని, గహ నిర్మాణాలు చేపట్టుకునేందుకు ముందుకు వచ్చిన 20 మంది లబ్ధిదారుల వద్ద నుంచి 20 వేల నగదు కాంట్రాక్టర్ తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ నివేశనా స్థలాల్లో రెల్లు గడ్డి మొలిచి దర్శనమిస్తుందని, లబ్ధిదారుల వద్ద నుంచి వసూలు చేసిన 20,000, ప్రభుత్వం అందించే రూ.1,80,000 తో గహ నిర్మాణాలు చేపట్టేస్తామని ప్రగల్భాలు పలికిన కాంట్రాక్టర్ నేటి వరకు గహ నిర్మాణాలను పూర్తి చేయలేదని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి 20 మంది లబ్ధిదారులకు త్వరితగతిన గహ నిర్మాణాలు పూర్తి చేసి ఇవ్వాలని, కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

చేయూత మార్ట్ ద్వారా బలవంతపు కొనుగోళ్లు ఆపాలి



మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు శేషుబాబు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలో డి ఆర్‌డిఏ ద్వారా డ్వాక్రా సంఘాలతో ఏర్పాటుచేసిన చేయూత మార్ట్ నిత్యవసర సరుకుల దుకాణం డ్వాక్రా మహిళలకు భారంగా మారిందని జనసేన పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు తెలిపారు. బుధవారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. 8500 మంది డ్వాక్రా సభ్యుల నుండి రూ 4 లక్షల రూపాయలు వసూలు చేయడంతో పాటు మరో 22 లక్షలు నిధులు సమకూర్చి చేయూత మార్పి ఏర్పాటు చేశారని, అందులో ఉద్యోగస్తులుగా కూడా డ్వాక్రా సంఘాల్లో పని చేసే వారిని నియమించడం జరిగిందన్నారు. అయితే అందులో నాణ్యతలేని సరుకులు విక్రయించడమే కాక బయట దొరికే షాపుల్లో కన్నా అధిక రెట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు వచ్చే రుణాలను సరుకులు కొనుగోలుతో లింకు పెట్టి డ్వాక్రా సంఘాలపై ఒత్తిడి చేస్తున్నారని, బుక్ కీపర్లు డ్వాక్రా సంఘాల అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. అందువల్ల డ్వాక్రా సంఘాలపై ఒత్తిడి తెచ్చి సరుకులు కొనుగోలు చేస్తేనే లోన్లు ఇస్తామని గాని ఇతర సహాయాలకు అడ్డుపడితే మహిళా సంఘాలతో కలిసి చేయూత మార్ట్ను ముట్టడిస్తామని శేషుబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, పార్టీ నాయకులు గురువాక రామాంజనేయులు, తుంగల నరేష్, పప్పు శెట్టి శ్రీను, అనిల్ రోహిత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

టిడిపి నాయకుల గృహ నిర్బంధం

ప్రజాశక్తి-ఉయ్యూరు : వైసీపీ ప్రభుత్వ ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా తెలుగుదేశంపార్టీ చేపట్టిన నిరసన కార్య క్రమాల్లో భాగంగా బుధవారం ఇబ్రహీంపట్నంలో డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాల జీ ఆఫీస్ వద్ద ఆందోళలో పాల్గొన కుండా ఉయ్యూరు పట్టణ, మండల పరిధి గ్రామా ల్లో పార్టీ నాయకులను పోలీ సులు గహనిర్బంధం చేశారు. మాజీఎమ్మెల్సీ, టీడీపీ ష్ట ఉపాధ్యక్షుడు వైవీబీ రాజేంద్రప్రసాదు ఆయన ఇంటినుండి బయటకు రానివ్వకుండా పట్టణ ఎస్సై వీరప్రసాద్, ఏఎస్సై రమేశ్, సిబ్బంది నిర్బందించారు. బీసీసగర సాధి కార రాష్ట్ర అధ్యక్షుడు జంపన వీర శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు గుర్నాధరావు, ఫణి, చిరంజీవి, అజ్మతుల్లాకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావును చినఓగిరాలలో రూరల్ పోలీసులు గహనిర్బంధం చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ :** విజయవాడ ఇబ్రహీంపట్నంలో డిజియం కార్యాలయం వద్ద టిడిపి ఆధ్వర్యంలో ఇసుక మైనింగ్‌పై జరిగే నిరసనకు వెళ్ళకుండా ముందుస్తు చర్యలో భాగంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును బుధవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమ ఇసుక మైనింగ్‌పై ఫిర్యాదు చేయడానికి తెలుగుదేశం పార్టీ పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న ఆక్రమాలు బయట పడతాయనే ముందుస్తుగా అరెస్టులు చేశారు. అలాగే టిడిపి నాయకుడు అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య (బాబ్జి)ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. నందివాడ మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, యలమంచిలి సతీష్‌ను కూడా హౌస్ అరెస్టు చేశారు.

దోపిడీపై సమాధానం చెప్పలేక అణిచివేతలు :బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రభుత్వం చేస్తున్న అక్రమ ఇసుక దోపిడిపై తెలుగుదేశం పార్టీ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక అక్రమ నిర్బంధాలు అణిచివేతలు కొనసాగిస్తున్నార నీ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ తీవ్ర ఆరోపణ చేశారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో వాస్తవాలు వెలికి తీసేందుకు టిడిపి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం జరగనున్న మైనింగ్ డీజీఎం కార్యాలయం ముట్టడికి బయలుదేరిన తమను పోలీసులు మరోసారి హౌసింగ్ నిర్బంధం చేయడం దారుణమని తెలిపారు. పోలీసుల నిర్బంధాన్ని కొనసాగించడం ద్వారా తమ ఉద్యమాలను పోరాటాలను ఆపలేరని హెచ్చరించారు. ప్రజల సమస్యలను భావ ప్రకటన స్వేచ్ఛను నిరసన తెలిపే హక్కులను అంచివేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇసుక అక్రమ రవాణా అని, తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇసుక సత్యాగ్రహంలో అనుమతులు లేకుండా ఇసుక దోపిడీ జరుగుతోందని నిరూపణ అయిందన్నారు. దీనిపై నిరసన తెలిపేందుకు ఘంటసాల పెడుతున్న ఘంటసాల మండలం వెళుతున్న తమను బయటకు కదల నియ్యకుండా అడ్డుకొని హౌస్ అరెస్టు చేశారని, మళ్లీ బుధవారం విజయవాడ మైనింగ్ కార్యాలయానికి వెళుతుంటే ఇంకోసారి హౌస్ అరెస్టు చేశారని బుద్ధ ప్రసాద్ మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో నిర్బంధాలతో ప్రభుత్వం వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తోందని ప్రభుత్వ అరాచకాలు సాగవని బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు.



వైవిబి రాజేంద్రప్రసాద్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



రావి వెంకటేశ్వరరావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



పిన్నమనేని బాబ్జీ ఇంటి వద్ద పోలీసులు

ఘర్షణలో గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం అశోక్ నగర్ లో ఇటీవల జరిగిన ఘర్షణలో గాయ పడిన బేరోతుల ఆదినారాయణ మంగళవారం రాత్రి మృతిచెందారు. నందిగామ ఎస్ఐ పండుదొర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆదినారాయణ, మేనల్లుడు గోపి ఒకే ఇంటిలో పక్కపక్కన నివాసం ఉంటున్నారు. ఇంటి విషయంలో ఆదినారాయణను తన మేల్లుడు జగన్నాధం గోపి గొడవ పడ్డారు. గోపి, భార్య, అత్త ఆదినారాయణపై దాడిచేశారని, భార్య ఇచ్చిన రిపోర్ట్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదినారాయణ చికిత్స పొందూతూ మంగళవారం రాత్రి మృతి చెందారు.

బాలిక కిడ్నాప్ కేసులో ఐదేళ్లు జైలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలం సీతా లంకకు చెందిన ఓ బాలికను కిడ్నాప్ చేసిన కేసులో నాగాయలంక మండలం పర్ర చివర పంచాయతీ శివారు బిల్లీ గ్రం నగర్ కు చెందిన చాట్రగడ్డ నవీన్ బాబుకు ఐదు సంవత్సరాల జైలు శిక్షతోపాటు వేయి రూపాయలు జరిమానా విధిస్తూ మచిలీపట్నం ఫోక్స్ కోర్టు తీర్పు చెప్పినట్లు అవనిగడ్డ సీఐ జి శ్రీనివాస్ తెలిపారు. 2021లో ఈ సంఘటన జరగగా బాధితురాలు తరపున కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్ సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టుకు హాజరు పరరగా నేరం రుజువు కావడంతో మచిలీపట్నం కోర్టు బుధవారం తీర్పు చెప్పినట్లు సీఐ శ్రీనివాస్ చెప్పారు.

'ఇండియా' వల్లే గ్యాస్ ధర తగ్గింపు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఇండియా కూటమి నిర్వహించిన రెండు సమావేశాలకే కేంద్రం ప్రభుత్వం దిగి వచ్చి వంట గ్యాస్ ధరలు తగ్గించటం కాంగ్రెస్ పార్టీ తొలి విజయముగా భావిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు కొడమంచిలి చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఐదు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బిజెపి సర్కారుకు ఇంటెలిజెన్స్ రిపోర్ట్ అందిందని చెప్పారు. దాంతో కేంద్రం ఎన్నికల ట్రిక్ మొదలు పెట్టిందన్నారు. ఇంత కాలం గ్యాసు చార్జీలతో మోత మోగించి వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ధరలు తగ్గించిందన్నారు. అయితే ప్రజలు బిజెపిని నమ్మే పరిస్థితుల్లో లేదన్నారు. ఎన్నికల తరువాత రెట్టింపు చేస్తుందనే అభిప్రాయం ప్రజలలో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా వంట గ్యాసు ధర రూ 5 వందలకే అని రాహుల్ గాంధీ ఇప్పటికే ప్రకటించారన్నారు. రాబోయే లోకసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి గెలుపు ఖాయమన్నారు. ఇండియా కూటమిలో చేరెందుకు అనేక పార్టీలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

వ్యాయామ విద్యకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి-గన్నవరం : రాష్టం లోనే తొలి సారిగా పాఠశాల విధ్యా శాఖ ఆధ్వర్యంలో వ్యాయామ విద్య కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహించిందని రాష్ట పాఠశాల క్రీడా సమాఖ్య సంయుక్త కార్యదర్శి కే. వి.రాధాకష్ణ, అన్నారు. బుధవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో మండల విధ్యా శాఖాధికారిణి ఆర్. కమల తో కలసి ఆయన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో వ్యాయామ విద్య ఉపాధ్యాయుల విధి విధానాలు, విద్యార్థులను మానసికంగా చైతన్య వంతులను చేసేందుకు వారి మనస్సు క్రీడాల వైపు మరల్చడం పాఠశాల, ఆడుదాం ఆంధ్ర తదితర క్రీడలలో క్రమశిక్షణ తో ఉత్సాహంగా పాల్గొనేలా ప్రోత్సహించడం గురించి వివరించారు. ప్రాధానోపాధ్యా యురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని పర్యవేక్షణ లో నియోజక వర్గ సమన్వయ కర్త ధనియాల నాగరాజు కార్యక్రమంలో ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు, బాపులపాడు మండలం సమన్వయకర్తలు హరి నారాయణ, వెంకటేశ్వరరావు అన్ని మండలాల వ్యాయామ విద్య ఉపాధ్యాయులు సీనియర్ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు (విశ్రాంత) యం ముక్తే శ్వరరావు విశ్లేషకులుగా హాజరయ్యారు.

నేడు నందిగామ మున్సిపల్ సమావేశం

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ మున్సిపల్ చైర్‌పర్సన్ మండవ. వరలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగుతుందని నందిగామ మున్సిపల్ కమిషనర్ జయరామ్ బుధవారం తెలిపారు.

రేషన్‌కార్డులు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : మండలంలోని రోలుపడి గ్రామానికి నూతనంగా మంజు రైన రేషన్ కార్డులను లబ్బిదారులకు బుధవారం ముష్టి కుంట్ల సొసైటీ అధ్యక్షులు బండి రవి, సర్పంచ్ ముండ్ల పాటి కాంతమ్మ, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బండి సుజాతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముండ్లపాటి వెంకటరత్నం, సచివాలయం కన్వీనర్లు వేల్పుల గణేష్, మేకల నాగరాజు, పిట్టా నాగ రాజు, విఆర్ ఓ గోపాలకష్ణ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

4న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

ప్రజాశక్తి- నందిగామ : సెప్టెంబర్ 4న నందిగామ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావుకు ఉత్తర్వులు జారీ చేశారు. నందిగామ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మాడుగుల నాగరత్నం మతిచెందడంతో ఖాళీ ఏర్పడింది. ఈ మేరకు ఎన్నిక నిర్వహణకు మున్సిపల్ సమావేశం నిర్వహించాలని, ప్రత్యేక గెజిటెడ్ అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నందిగామ : రోడ్ వైండింగ్ మరమ్మత్తుల కొరకు గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు గాంధీ సెంటర్, వాసవి మార్కెట్, కుమ్మరి బజార్, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, చేపల మార్కెట్, మధిర రోడ్, చందర్లపాడు రోడ్ ఈ ప్రాంతాలలో కరెంట్ సరఫరా నిలిపివేయబడునని నందిగామ విద్యుత్ ఎఇ దిబ్బయ్య బుధవారం తెలిపారు.

విజయశేఖర్‌కు నివాళి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: చిల్లకల్లు గ్రామ అభివద్ధితో పాటు గ్రామ ప్రజలకు ఎన్నో సేవాలు అందించిన విజయ శేఖర్ సేవలు స్ఫూర్తిదాయకమని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం రాత్రి పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు చిల్లకల్లు గ్రామ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్ సంతాప సభ కార్యక్రమాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. శేఖర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్న విద్యార్థిని

విద్యార్థినులకు అస్వస్థత

జగ్గయ్యపేట : పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు బుధవారం అస్వస్థతకు గురయ్యారు. 10వ తరగతి బి సెక్షన్ చదువుతున్న స్వీటీ, 9వ తరగతి చదువుతున్న స్వరూపరాణి ఇరువురు శ్వాస తీసుకోవడంలో తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. వీరిద్దరిని హుటాహుటిన జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం స్వీటీని విజయవాడ ఆస్పత్రికి తరలించారు. స్వరూపరాణికి జగ్గయ్యపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స చేయించి, డిశ్చార్జి చేశారు.

గంపలగూడెం లో రాఖీ కళ

ప్రజాశక్తి-గంపలగూడెం: రాఖీ పండుగను పురస్కరించుకొని గంపలగూడెం తోట- మూలల్లో గల ప్రధాన వీధుల్లో దుకాణాలు కలకల్లాడాయి .రాఖీల కొనుగోలు, స్వీట్, హాట్, షాపులు కస్టమర్లతో సందడిగా కనిపించాయి. హిందువులకు ముఖ్యమైన పండుగైనందున అన్నా- తమ్ముళ్ల ప్రత్యేక అనుబంధాన్ని రాఖీ పర్వదినాన్ని ఆడబిడ్డలతో గహాలు కళకళలాడతాయి.

విస్తృతంగా సిపిఎం సమరభేరి



మైలవరంలో...

ప్రజాశక్తి - మైలవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఈ ప్రభుత్వాలను సాగనంపాల్సిన అవసరం ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పివి.ఆంజనేయులు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మైకు ప్రచారంతోపాటు ఇంటింటికి తిరుగుతూ కరపత్ర ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని 400 రూపాయలకే గ్యాస్ ఇవ్వాలని, నిత్యవసర సరుకు ధరలు తగ్గించాలని గ్రామాల్లో అపరిష్కతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రావూరి రమేష్ బాబు, మండల నాయకులు సిహెచ్ సుధాకర్, వజ్రాల వెంకటరెడ్డి, సందీ పాము ఇస్సాక్, పి నాగేశ్వరరావు, రావుల సుబ్బారావు, సురేష్, విజయ్ పాల్గొన్నారు.

చందర్లపాడు : మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ సిపిఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చనమోలు సైదులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు షేక్ హస్సాన్, సందిపోగు లింగయ్య, నాగేశ్వరరావు,పుల్లయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంచికచర్ల : సెప్టెంబర్ 4 వరకు సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమం పిలుపులో భాగంగా బుధవారం కంచికచర్లలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ గోడపత్రిక ఆవిష్కరించారు. స్థానిక రైతుబజార్ రోడ్డు, చెవిటికల్లు రోడ్డుసెంటర్‌లలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బెజ్జం భూషణం, సుధాకర్, గణపతి, దుర్గారావు, విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్ : 51వ డివిజన్ కొండ ప్రాంతంలో సిపిఎం పశ్చిమ సిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడారు. 34, 35 డివిజన్ పరిధిలోని కేదారేశ్వరిపేట ప్రాంతాల్లో సిపిఎం పాదయాత్ర నిర్వహించింది. పాదయాత్రలో పార్టీ పశ్చిమ కమిటీ కార్యదర్శి బి.సత్యబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పి.కోటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి సభ్యులు కే. సూరిబాబు, నగర కమిటీ సభ్యులు ఇవి నారాయణ, నాయకులు ఎస్కే. చిన్నబాబు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

నందిగామ : పెంచిన కరెంటు చార్జీలు, నిత్యవసర వస్తువు ధరలు తగ్గించాలని 11వ వార్డులో సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చనుమోలు సైదులు, కె.గోపాల్, సయ్యద్ ఖాసిం ,సయ్యద్ బాజీద్బీ, మండూరు శ్రీ నివాస రావు, గోపి నాయిక్, దామ్షెదర్, పాల్గొన్నారు.

వీరులపాడు : సిపిఎం ఆధ్వర్యంలో సమర భేరి వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సెక్రటేరియట్ సభ్యుడు కోట కళ్యాణ్ మాటాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల.రవి, సిపిఐ నాయకులు వట్టికొండ.చంద్రమోహన్ వాసిరెడ్డి.రాధాకష్ణ సిపిఎం నాయకులు ప్రభాకర్ రావు వట్టికొండ,ాదితరులు పాల్గొన్నారు

జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బుధవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను పంచుతూ, సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోటా కష్ణ, దంతాల వెంకటేశ్వర్లు పుట్టాం పుల్లారావు, ప్రభు, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు : ఈ నెల 25 నుండి సెప్టెంబర్ 4 వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ, అధికధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా జరిగే సమరభేరిని జయప్రదం చేయాలని సిపిఎం తిరువూరు పట్టణ కమిటీ నాయకులు ప్రచారాన్ని విస్తతంగా చేపట్టారు. బుధవారం తిరువూరు మెయిన్ రోడ్డు జంట సినిమా హాల్ సెంటర్ వద్ద బిల్డింగ్ కార్మికులకు సమరభేరి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు ఎస్వీ భద్రం, ఆకుల రవి, పంతంగి శ్రీనివా సరావు, బి.వెంకటేశ్వర రావు, కె.వెంకటరత్నం, సప్పిడి సురేష్ కార్మికులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 9 వార్డులో ఇంటింటికి తిరుగుతూ సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపియం కొండపల్లి టౌన్ సెక్రటరీ ఎం.మహేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు షేక్ బాషా, ఎల్ పార్వతీ, కె బేబీ సరోజిని , బాబ్జి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



చందర్లపాడులో కరపత్రాలు పంపిణీ...



కంచికచర్లలో సమరభేరి వాల్‌పోస్టర్లతో...



వన్‌టౌన్‌లో...



జగ్గయ్యపేటలో కరపత్రాలు పంపిణీ...



వీరులపాడులో సమరభేరీ పోస్టర్లతో...



ఇబ్రహీంపట్నంలో కరపత్రాలు పంపిణీ



నందిగామలో సంతకాల సేకరణ...



తిరువూరులో...

టిడిపి నాయకుల గృహనిర్బంధం



జగ్గయ్యపేటలో...

జగ్గయ్యపేట: ఇసుక అక్రమ రవాణాపై తెలుగుదేశం పార్టీ బుధవారం ఇబ్రహీంపట్నంలోని డిఎంజి కార్యాలయాన్ని ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టేం రఘురాం, మండల పార్టీ అధ్యక్షులు కట్టా నరసింహారావు, రాష్ట్ర తెలుగు మహిళ నాయకురాలు ఆచంట సునీత, జిల్లా సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కె శ్రీవాసరావులను హౌస్ అరెస్ట్ చేశారు.

కంచికచర్ల : ఇసుక సత్యాగ్రహం కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నంలో గల ఎపిఎండిసి ఎమ్‌డి కార్యాలయం ముట్టడికి వెళ్లకుండా టిడిపి నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

తిరువూరు : ఇసుక మాటున ముఖ్యమంత్రి జగన్, అయన మంత్రు లు రూ.40 లక్షల కోట్లు దోపిడీ చేశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వా మిదాస్ ఆరోపించారు. తిరువూరులోని తన నివాసంలో బుధవారం ఆపార్టీ నాయకులతో కలిసి ఆయన విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు సుంకర కష్ణమోహనరావు, డాక్టర్ జయసింహా, షేక్ అబ్దుల్ హుస్సేన్, తేళ్ల పుష్పరాజ్, నాళ్లా సురేంద్ర, పర్వతం శ్రీనివాసరావ, తుమ్మలపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు. స్వామి దాస్ తో పాటు టిడిపి నియోజకవర్గ ఇన్ ఛార్జ్ శావల దేవదట్టును, పట్టణ అధ్యక్షులు బొమ్మసాని మహేష్ ను పోలీసులు గహ నిర్బంధించారు.

గంపలగూడెం : విజయవాడలో ఆందోళన చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది. ఆందోళనకు వెళ్ళనేకుండా పోలీసులు మంగళవారం రాత్రి నుండి తెలుగుదేశం నాయకుల ఇళ్ల వద్ద పహారా ఏర్పాటు చేశారు. ఎక్కడకక్కడ హౌస్ అరెస్టులు చేసి కార్యక్రమానికి వెళ్లనువ్వకుండా నిలుపుదల చేశారు.

ఇబ్రహీంపట్నం: అమరావతి వైకాపా నేతల అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా తెదేపా శ్రేణులు చేపట్టిన ఇసుక సత్యాగ్రహం మూడో రోజుకు చేరింది. ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడిలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును పోలీసులు అరెస్టు చేశారు. ఇబ్రహీంపట్నంలోని డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ ప్రధాన కార్యాలయాన్ని (డీఎంజీ) ముట్టడికి గురువారం తెదేపా పిలుపునిచ్చింది. దీనిలో భాగంగా వైకాపా ఇసుక దోపిడీ గురించి తెదేపా సేకరించిన ఆధారాలను డీఎంజీ డైరెక్టరేట్‌కు సమర్పించి, వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేసేందుకు వెళ్లగా అరెస్టు చేశారు.



ఇబ్రహీంపట్నంలో...

జగ్గయ్యపేట: అక్రమ ఇసుక రవాణాపై డి ఎం జి కార్యాలయానికి వెళ్లాలని పిలుపునిచ్చి నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం తేదాపా నాయకులను హౌస్ అరెస్టు చేయడం దారుణం అని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం రఘురాం అన్నారు. బుధవారం ఆయన స్వగహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా రఘురాం మాట్లాడారు.

అధిక ధరలతో సామాన్యులపై భారాలు

- బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్. రఘు
- జిల్లా వ్యాప్తంగా ప్రచారభేరి



మొవ్వలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆర్. రఘు

ప్రజాశక్తి - మొవ్వ : ప్రజా సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన సమరభేరి కార్యక్రమాన్ని బుధవారం మొవ్వ మండలంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్.రఘు ప్రారంభించారు. ఈ మేరకు మొవ్వ సెంటర్లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ, ప్రజలకు కరపత్రాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆర్. రఘు మాట్లాడుతూ. రోజురోజుకీ నిత్యవసర ధరలు హద్దు అదుపు లేకుండా ఆకాశాన్నంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు మధ్యతరగతి ప్రజానికం అధిక ధరల కోరల్లో చిక్కుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ గద్దె ఎక్కిన వెంటనే 450 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1200 రూపాయలకు పెరిగిందని, పెట్రోల్ డీజిల్ చార్జీలు అంతులేకుండా పెరుగుతూనే ఉన్నాయన్నారు. కూరగాయల ధరలు ఊహించనంతగా ఈ నెలలో 37 శాతం పెరిగాయని, పప్పులు 45 శాతం పెరిగాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజల నెత్తిపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో శీలం నారాయణరావు, పార్టీ మండల కార్యదర్శి బొల్లా సుబ్రహ్మణ్యం, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సిహెచ్ బసవపూర్ణ, సిఐటియు మండల కార్యదర్శి .కె రాజశేఖర్, పంచాయతీ కార్మికులు ప్రసాద్, పార్టీ కార్యకర్తలు. లాజరు,వి వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వరరావు. కే జలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-తోట్లవల్లూరు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం బుధవారం వల్లూరుపాలెంలో జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.శివ నాగేంద్ర, మండల కార్యదర్శి సేలం ప్రకాశరావు,జుజ్జువరపు యోసేపు,వంద్రు నాగేశ్వరరావు గ్రామంలోని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలని, ప్రజలపై అధిక భారాలు మోపుతున్నారని, కేంద్రం చేతిలో జగన్ ప్రభుత్వం కీలుబొమ్మలా మారి మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని విధానాలను అత్యుత్సాహంతో అమలు చేస్తుందని కరపత్రాలు పంపిణీ చేస్తూ ఇంటింటికి తిరిగి ప్రజలకు సిపిఎం నాయకులు వివరించారు. నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకంగా పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, సెప్టెంబరు ఒకటవ తేదీన గ్రామ సచివాలయాల వద్ద వినతి పత్రాలు సమర్పించడంతోపాటు సెప్టెంబర్ 4వ తేదీన మండల కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించటం చేస్తున్నామని శివ నాగేంద్రం తెలిపారు. ప్రజలంతా తమకు మద్దతు తెలిపి ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని, కరెంట్ పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను అదుపు చేయాలని, నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ సిపిఎం ఉయ్యూరు పార్టీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి సిపిఎం క్యాంపియన్‌న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే శివనాగేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్నంలోని 15 వవార్డులో ఇంటింటికి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ నాగేంద్రం మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ సెప్టెంబర్ 4వ తేదీన ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ధర్నా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి రాజేష్ పట్టణ కమిటీ సభ్యురాలు బి కీర్తి, వెంకయ్య చింతయ్య దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలు చైతన్యవంతులు కావాలని పిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజలను చైతన్యం చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సమరభేరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌సిపి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ధరలు ఆకాశాలు అంటుతున్నాయని పేదలు మధ్యతరగతి ప్రజానీకాలు ఈ ధరల్ని తట్టుకోలేకపోతున్నారన్నారు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఈనాటికి కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా చేస్తున్న ఉద్యోగాన్ని పీకేయడం చేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో పి రజిని, సమీర్, ప్రభుదాసు, మరియదాసు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ నిరసన తెలియజేస్తూ మోడీని గద్దించడం జరిగింది. **ప్రజాశక్తి-ఘంటసాల :** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు, అధిక ధరలకు వ్యతిరేకం గా సెప్టెంబర్ 4వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఘంటసాల తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు వాకా రామచంద్రరావు కోరారు. ఈ మేరకు బుధవారం ఘంటసాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంచారు. ఈ కార్యక్ర మంలో పరిసే సుబ్రహ్మణ్యం, నారగం వేణుగోపాలరావు, సుబ్బారావు, పరిసే వెంకయ్య, బోలెం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు :** తాడిగడప కార్మికనగర్-1లో సంతకాలు సేకరించి తాడిగడప సచివాలయం 2లో సచివాలయ కార్యదర్శి రంజిత్ కుమార్‌కు, అలాగే పంచాయతీ సెక్రటరీ శిరీషకు వినతిపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, పెనమలూరు మండలం ఐద్వామహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి , సిపిఎం తాడిగడప కార్యదర్శి పుసులూరి లక్ష్మీనారాయణ, ఐద్వా తాడిగడప నాయకురాలు సిహెచ్ భవాని, తాడిగడప మహిళా సంఘం నాయకురాలు విసం రవణమ్మ , మహిళా సంఘం నాయకురాలు గుంజి అన్నపూర్ణ, డివైఎఫ్ఐ తాడిగడపనాయకులు .విసం సోమశేఖర్, డివైఎఫ్ఐ నాయకులు దమ్మాటి గో డివైఎఫ్ఐ తాడిగడప నాయకులు పి, కష్ణ స్థానిక ప్రజలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) :** సిపిఎం మచిలీపట్నం రాజుపేట శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల అధిక ధరలను తగ్గించాలని కోరుతూ 37 వార్డులోని కరపత్రాల పంపిణీ, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వమించారు. సిపిఎం మచిలీపట్నం నగర కార్యదర్శి బూర. సుబ్రహ్మణ్యం, సిపిఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ రాజేష్, పార్టీ కమిటీ సభ్యులు సిహెచ్ జయ రావు, ఎండీ యూనస్, కే సుజాత,



గుడివాడలో...



తాడిగడపలో...



తోట్లవల్లూరులో..



ఘంటసాలలో...



ఉయ్యూరులో...

ర్యాగింగ్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ అధ్వర్యంలో స్థానిక డిఎం ఎస్ఎస్విహెచ్ ఇంజి నీరింగ్ కళాశాలలో బుధవారం లీగల్ అవర్నెస్ ఆన్ ర్యాగింగ్ లాస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె వి ఆర్ కృష్ణయ్య ప్రసంగిస్తూ సామాన్యులకు జిల్లా లీగల్ సెల్ అథారిటీతో ఉన్న ఉపయోగాలు వివరించారు. ప్రస్తుత డ్రగ్స్, హ్యూమన్ ట్రాఫికింగ్, టెక్నాలజీ మొదలగు అంశాలు వివరిస్తూ, ఆ క్రమంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ అండ్ అడ్వకేట్ సి హెచ్ ముసలయ్య మాట్లాడుతూ సోషల్ మీడియా అతిగా వాడటంతో విద్యార్థులకు ముఖ్యంగా ఆడపిల్లలకు వచ్చే సమస్యలు, వాటి విషయంలో విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. సైక్రియాటిస్ట్ ఎంవిడి సుబ్రమన్యేశ్వర రావు మాట్లాడుతూ డ్రగ్స్ తీసుకోవడం వల్ల జరిగే పరిణామాలు, చెడు సావాసాలతో విద్యార్థులు జీవితాలు నాశనం చేసుకుంటున్నారో కొన్ని ఉదాహరణలతో అవగాహన కల్పించారు. బందరు తాలూకా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సత్యనారాయణ రావు విద్యార్థులకు ర్యాగింగ్ చట్టాలు గురించి చాలా స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డా. బి నాగ జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

15న క్లరికల్ కేడర్ ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : సెప్టెంబరు 15 న ఇండియన్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేట 12వ ఎయిర్ మెన్ సెలెక్షన్ సెంటర్‌లో నిర్వహించే రెక్రూట్ మెంట్ ర్యాలీలోఅగ్నిపథ్ స్కీమ్ కింద క్లెరికల్ కేడర్‌కు ఉద్యోగాల కోసం ఎంపిక నిర్వహిస్తున్నట్లు కష్ణా,ఎన్ టి ఆర్ జిల్లాల ఉపాధి అధికారి డి.విక్టర్ బాబు తెలిపారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెబ్ పేజీ https://agni-pathvayu.cdac.in/AV నుండి పొందా లన్నారు. కాబట్టి అర్హత కలిగి అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల భారతీఆస్పటల్ సమీపంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల గహాలు దగ్ధం కాగా బాధితులకు మధు సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సహాయం అందజేశారు. ఆర్గనైజేషన్ సభ్యులు బాధితులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు బేతి వెంకటేశ్వరరావు, సోషల్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : కాకినాడ, బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, కష్ణా, ఎన్టీఆర్ జిల్లాల ప్రజానీకం కోరిక మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు బందర్ బస్సు డిపో మేనేజర్ టి పెద్ది రాజు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కాకినాడ డిపో నుంచి యానాం, అమలాపురం, రాజోలు, నరసాపురం, బంటు మిల్లి, మచిలీపట్నం ప్రాంతాల మీదుగా విజయవాడకు నూతనముగా డీలక్స్ బస్సు ఈ నెల 30 వ తేదీ నుండి ప్రారంభించబడిందని తెలిపారు. సర్వీస్ నంబరు 2821 ఉదయం 5 గం.లకు కాకినాడలో బయలుదేరి మధ్యాన్నం 12 గం.లకు విజయవాడకు చేరుకుంటుందని చెప్పారు. విజయవాడ నుండి సర్వీస్ నంబరు 2822 మధ్యాన్నం 3.30 గం.లకు.బయలుదేరి రాత్రి 10.30 గం.లకు కాకినాడ చేరుకుంటుందన్నారు. అదే విధముగా గవర్నర్ పేట డిపో బస్సు సర్వీస్ నంబరు 3832 విజయవాడ నుండి ఉదయం 6.30 గం.లకు బయలు దేరి మచిలీపట్టణం, బంటుమిల్లి, నర్సాపురం, రాజోలు, అమలాపురం, యానాం మీదుగా కాకినాడకు మధ్యాన్నం 1.55 గం.లకు చేరుకుంటుందన్నారు. బస్సు సర్వీస్ నంబరు 3835 కాకినాడ నుండి సాయంత్రం 4.45 గం.లకు బయలు దేరి రాత్రి 12.15 గం.లకు విజయవాడ చేరుకుంటుందని చెప్పారు. ప్రయాణీకుల కొరకు సర్వీసులకు అడ్వాన్స్ రిజర్వేషన్ సదుపాయము కల్పించబదిందన్నారు. మచిలీపట్టణం నుండి కాకినాడ వెళ్ళుటకు బస్సులు ఉదయం 8.15 గం.లకు, సాయంత్రం 5.15 గం.లకు బందరు డిపో బస్సులు ఉన్నాయని తెలిపారు.

కవికాలమ్

అనుబంధాల క్షేత్రంలో ఆనంద రాగం

గూడు వేరై.....
ఖండాంతరాలు దాటినా
జ్ఞాపకాల బలిమితో
ఆప్యాయతలు, అనురాగాల నల్లుతూ
మధురిమ లొలికే పలుకులను
మమతల ప్రాకారంపై వినిపిస్తూ
తోడై నిలిచేదే కదా పేగుబంధం.

సూర్యుడంత వెలుగు
చంద్రుడంత చల్లదనాన్ని పంచుతూ
జన్మను సార్థకం చేసుకోవడమే కదా
పెద్దరికానికి చిరునామా.

మారుతున్న కాలాలలో
విపరీత పోకడలతో
అధిపత్యానికి తలొగ్గి
బంధాలు నిలపాల్సిన చెట్టు
బాధ్యతల నుండి తప్పుకుంటే
స్వార్థపు తెగులు సోకిన కొమ్మ
అంతరాల విషపు గాలులతో
మిగిలిన కొమ్మలను వంచుతుంటే
ఏ బంధమైనా ఎలా నిలుస్తుంది

ఒకే క్షేత్రంలో విరిసినా
ఒకే ఒరలో ఇమడలేక
నాలుకపై తడవాల్సిన మమకారం
కొన ఊపిరితో పెదాల చివర
తడబడుతూ విచ్ఛిన్నమవుతుంటే
తగిలిన దెబ్బలకు పడుతూ లేస్తూ
జీవితమంతా పాదాల వైపే చూస్తుంటే
ఒరిగిన కొమ్మలు శిఖరం చూసేదెప్పుడు
అహంకారం, అమాయకత్వం
దారులు వేరయ్యాక
ఎవరి కక్ష్యలో వారు పరిభ్రమిస్తుంటే
మాయమైపోతున్న మనిషిని
విష్ణువైనా ఎలా రక్షించగలడు

కురిసే చిరుజల్లులకు
ఉరుములు మెరుపులు తోడైనట్లు
రక్తబంధం కాదని
పరాయి మాటల అగణితంలో
ఎప్పుడో పాతరేసిన వాటిని వెదుకుతూ
గమ్యమెరుగక జీవితమంతా ప్రయాణిస్తుంటే పురుషోత్తముడైనా ఏం
చేయగలడు

ఇంకిన ప్రేమనదిలో
జీవధారలు ఉండవని తెలిసాక
కందిరీగలా రొదచేసే
లోపలి గాయాలు మానాలంటే
ఒకే ఇంటి వెలుగు కాకపోయినా
ఒకరి ఉన్నతిని మరొకరు కాంక్షిస్తూ
అనుబంధాల క్షేత్రంలో ఆనందరాగమై
బాసటగా నిలిచే సోదరబంధమే
అసలైన రక్షా బంధన్

- బండి ఉష

మొదటి పేజీ తరువాయి

హెల్త్‌కార్డులపై ఉద్యోగులకు పూర్తిస్థాయి వైద్యం

ఆరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 2,510 రకాల వైద్య సేవలను అందిస్తున్నామన్నారు. ఆసుపత్రుల వద్ద 24 గంటలూ ఆరోగ్య మిత్ర సేవలను అందుబాటులో ఉంచడంతోపాటు 104 హెల్ప్‌లైన్ నెంబరును ఆరోగ్య శ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ ఆసుపత్రి టీమ్ మెంబర్, సంబంధిత ఆరోగ్య మిత్రల మొబైల్ ఫోన్ నెంబర్లను ఆసుపత్రి వద్ద ఉన్న ఇహెచ్‌ఎస్ డెస్క్ వద్ద ప్రదర్శిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులపై ఎటువంటి సమస్యలు ఎదురైన తన దృష్టికి కలెక్టర్‌కు వివరించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వైద్య సహాయం అందించేందుకు నిరాకరించే ప్రైవేటు ఆసుపత్రుల వివరాలను తెలపాలని, ఆ ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యలు ప్రభుత్వం నుండి బిల్లుల చెల్లింపులలో జాప్యం కారణంగా వైద్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నారని ఉద్యోగులు తమ దష్టికి తీసుకువస్తున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలతోపాటు ఇతర అత్యవసర సమయాలలో జాప్యం లేకుండా తక్షణమే వైద్యం సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ ప్రతినిధులు జి.ఎ.ప్రసాద్, కె.కిశోర్, ఏపియుటిఎఫ్ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, ప్రభుత్వ పెన్షన్స్ అసోసియేషన్ ప్రతినిధి జి.నారాయణ రావు, పిఆర్‌టియు ప్రతినిధులు కె.హరిశరన్, షేక్ నావాబ్ జానీ, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రతినిధి ఎన్.శ్రీనివాసమూర్తి, ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు బి. సతీష్ కుమార్, బివి రమణ, డా. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ సిబ్బంది టి.రవి, పి.శివరామప్రసాద్, ఐ.అశ్విని, సిహెచ్.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతి శూన్యం

చేయకపోవదడంతో నిరుద్యోగం పెరిగిపోతోంది. ప్రభుత్వాలు ప్రయివేటు పెట్టుబడులను పెద్దమొత్తంలో తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నమ్మబలుకుతున్నాయి. దీనికోసం బాపులపాడు మండలం మల్లవల్లిలో 1300 ఎకరాల్లో మోడల్ పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేశాయి. ఇక్కడ అశోక్‌లైలాండ్ సంస్థకు ఎకరం రూ.80 లక్షల విలువ చేసే భూములను కేవలం రూ.16 లక్షలకే 75 ఎకరాల మేర కేటాయించారు. ఆరేళ్లుగా ఈ భూముల్లో నిర్మించిన పరిశ్రమలో ఉత్పత్తిని ప్రారంభించలేదు. గన్నవరం మండలం వీరవల్లిలో 50 ఎకరాల భూములను సూక్ష్మ, మధ్యతరగతి పరిశ్రమలకు ప్రభుత్వాలు కేటాయించాయి. అక్కడా ఉత్పత్తులు అరకొరగానే సాగుతున్నాయి.

ఇథనాల్ ఫ్యాక్టరీకి 36 ఎకరాలు

మల్లవల్లి భూముల్లో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం తాజాగా 36 ఎకరాలు కేటాయించింది. ఈభూముల్లో ప్రయివేటు సంస్థ ఆధ్వర్యాన ఫ్యాక్టరీ నిర్మాణానికి రూ.336 కోట్లు పెట్టుబడులు పెడుతోందని అధికారులు చెబుతున్నారు.

గత పరిశ్రమలూ మూత

కృష్ణాజిల్లాలో పంచదార, యంత్ర పరిశ్రమలు, పశువుల దాణా, రొయ్యల మేత, స్టీలు, తవుడు నుంచి నూనెలు, ఫ్లై యాష్ ఇటుకలు, ఇమిటేషన్ జ్యూయలరీ, ఇంజినీరింగ్ అండ్ ఫ్యాబ్రికేషన్, ఆల్కహాల్, పామాయిల్, కాటన్ యార్న్, ఫుడ్, కలంకారీ, పాల ఉత్పత్తుల పరిశ్రమలున్నాయి. ఏడేళ్లలో బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్, చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో ఉన్న పంచదార ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. వేలాది మంది ఉపాధి కోల్పోయారు.

స్వయం ఉపాధిపైనే ఆశలు

జిల్లాలో యువత ఎక్కువగా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకుంటోంది. తక్కువ మొత్తం పెట్టుబడులతో టైలరింగ్, హోటళ్లు, కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలు ఎక్కువుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.205 కోట్ల 68 లక్షలతో 4,244 యూనిట్లు ఏర్పాటు చేశారు. తద్వారా 12 వేల మందికి ఉపాధి కలిగినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

ప్రజలపై భారాలను సహించేది లేదు

అత్యుత్సాహంతో అమలు చేస్తున్నారని విమర్శించారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, వి.కష్ణయ్య, నగర నాయకులు బి.రమణారావు, సిహెచ్ శ్రీనివాస్, వై సుబ్బారావు, లక్ష్మణ, కార్మిక నాయకులు మురళి, భూలోకం తదితరులు పాల్గొన్నారు. గన్నవరం మండలం ముస్తాబాద, సూరంపల్లి, చన్నుపల్లివారిగూడెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్లం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మల్లంపల్లి జయమ్మ, నాయకులు దాసి బాబురావు, నాగలక్ష్మీ, కైలే ఏసుదాసు, కళ్లం రాంబాబు, మీరా ఖాన్, నాగరాజు, రమేష్, బెజవాడ తాతబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

పేదల సాగులో ఉన్న మడిచర్ల ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలి

రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల డిమాండ్

ప్రజాశక్తి - హనుమాన్‌జంక్షన్ : బాపులపాడు మండలం మడిచర్ల గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని రైతు సంఘం మండల కార్యదర్శి తోట సాంబశివరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీరా వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మడిచర్ల భూముల సమస్యలపై వారు మీడియాతో మాట్లాడుతూ ఈ గ్రామంలో వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. గ్రామానికి చెందిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు కొంత భూమిని సాగుచేసుకుంటున్నారని, మిగిలిన భూమిని ఇంత ప్రాంతాలకు చెందిన భూస్వాముల అక్రమంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో పేదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని కోరగా, 38 మంది గిరిజనులకు మాత్రమే పట్టాలు ఇచ్చారని తెలిపారు. మిగిలిన భూములకు పట్టాలు ఇవ్వలేదన్నారు. పేదలు సాగు చేసుకుంటున్న భూములు కూడా తమవేనని అక్కడ భూములు ఆక్రమించిన భూస్వాములు బెదిరిస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని గ్రామంలో ప్రభుత్వ భూములను సాగుచేసుకుంటున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భూస్వాముల చేతిలో ఉన్న భూములను ఆ గ్రామంలోని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రభుకుమార్, పచ్చికళ్ల మధు పాల్గొన్నారు.



ఓట్ల సమాచారం వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : ఓటర్ల జాబితా ఇంటింటి పరిశీలనలో సేకరించిన సమాచారాన్ని ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో అప్‌లోడ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం నుండి మున్సిపల్ కమీషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, యంపిడివోలు, తహాశీల్ధార్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ బిఎల్‌వోలు, నెల రోజుల పాటు ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలనలో సేకరించిన సమాచారాన్ని ఒకటికి రెండు సార్లు సరిచూసుకుని ఆఫ్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని అన్‌లైన్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఏడు నియోజకవర్గాల పరిధిలో 16 లక్షల 670 మంది ఓటర్లు నమోదై ఉన్నరన్నారు. వీరిలో 15 లక్షల 89 వేల 244 మంది ఓటర్లను డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో ఇంకనూ పరిశీలించవలసిన 11,426 మంది ఓటర్ల వెరిఫికేషను క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు పరిశీలించి నిర్ధారించుకోవాలన్నారు. నియోజకవర్గాల వారిగా పరిశీలిస్తే నగర పరిధిలోని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 3,003, విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 1,640,విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 214, తిరువూరు నియోజకవర్గ పరిధిలోని 32, మైలవరం నియోజకవర్గ పరిధిలోని 1055, జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని 4,297 నందిగామ నియోజకవర్గ పరిధిలోని 1,185 మంది ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఆఫ్‌లైన్, అన్‌లైన్ లో వ్యత్యాసాలను సరిచూసుకుని ఎదురవుతున్న ఇబ్బందులను ఎన్నికల కమీషన్ సాంకేతిక అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియలో సేకరించిన ఫారం -6,7 ,8కు సంబంధించి నమోదైన వాటిలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఫారం -6 కు సంబంధించి 35,292, ఫారం-7 కు సంబంధించి 26,876, ఫారం-8 కు సంబంధించి 45,509 ఆఫ్‌లైన్, అన్‌లైన్‌లో నమోదైన ధరఖాస్తులను స్వీకరించగా వాటి వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.

ప్రవేశాలకు 15,127 గృహాలు సిద్ధం : కలెక్టర్

నవరత్నాలు పేదలందరికి ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల గృహాలలో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమానికి జిల్లాలో గృహ ప్రవేశాలు నిర్వహించే 15,127 గృహాలను సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. ఆయా లేఅవుట్లలో అన్ని గృహాలకు విద్యుత్ కనెక్షన్లు, మ్యాజిక్‌సోక్ పిట్‌లు, కాలనీలలో అంతర్గత రోడ్లు, నీటి వసతి, కాలనీల ముఖ ద్వారం వద్ద ఆర్చి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ యం.రజినీ కుమారి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ జి. ఉమాహేశ్వరరావు, డిస్టిక్ట్ కో-ఆర్డినేటర్ సిహెచ్ శైలజ, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



ఓటర్ల జాబితాపై రాజకీయపక్షాలు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ : స్పష్టమైన తుది ఓటర్ల జాబిత ప్రచురణకు రాజకీయ పక్షాలు తమ పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాజకీయపార్టీల ప్రతినిధులను కోరారు. స్పెషల్ సమరీ రివిజన్- 2024లో భాగంగా బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా ప్రకారం 16 లక్షల 670 మంది ఓటర్లు నమోదై ఉన్నరన్నారు. వీరిలో 15 లక్షల 89 వేల 244 మంది ఓటర్లను డోర్ టు డోర్ వెరిఫికేషన్‌లో పరిశీలించడం జరిగిందన్నారు. వివిధ కారణాలతో పరిశీలించవలసిన 11,426 మంది ఓటర్ల వెరిఫికేషను క్షేత్రస్థాయిలో బిఎల్‌వోలు పరిశీలించి నిర్ధారించుకునేలా ఇఆర్‌వోలు, ఎఇఆర్‌వోలను ఆదేశించామన్నారు. రాజకీయపార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలన, జాబితాకు సంబంధించిన సమచారం అందించేందుకు నియోజకవర్గ ఇఆర్‌వోలు, ఏఇఆర్‌వోలు సహకరించాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్‌లోను 1500 మంది ఓటర్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, వైఎస్సార్ సిపి ప్రతినిధి వై. ఆంజనేయరెడ్డి, టిడిపి ప్రతినిధి ఎల్ శివరాం ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి పి.ఏసుదాస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రతినిధి బి రామేశ్వర బాబు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ సిహెచ్ దుర్గాప్రసాద్ ఉన్నారు.

మంచినీటి పైప్‌లైన్‌కు మేయర్ శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక 5వ డివిజన్‌లో రూ. 1కోటి 40 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మంచినీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ, పలువురు కార్పొరేటర్లతో కలిసి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్, వైసిపి తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి అవినాష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కోట్ల రూపాయల వెచ్చించి కొండప్రాంతలు, కాలనీలు అభివద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఒక్క డివిజన్‌ను పార్టీలకతీతంగా కోట్లాది రూపాయల నిధులతో అభివద్ధిపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు కె అంబేద్కర్, నిర్మలా కుమారి, ప్రవల్లిక, రహేన, మాధురి వైసీపీ నాయకులు మట్టా ప్రసాద్, ఒగ్గు విఠల్ తదితరులు పాల్గొన్నారు.

జువాలజీ, కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ : సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో జువాలజీ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల కో-ఆర్డినేటర్ బి.సుమిత్ర దేవి ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణాజిల్లా ఈడుపుగల్లు ఐఐటి- నీట్ అకాడమీలో జువాలజీ ఫ్యాకల్టీ, కర్నూలు జిల్లా చిన్నటేకూరు ఐఐటి- నీట్ అకాడమీలో కెమిస్ట్రీ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 4న కృష్ణాజిల్లా ఈడుపుగల్లు లోని ఐఐటి- నీట్ అకాడమీలో నిర్వహించే ఇంటర్వ్యూ (మౌఖిక పరీక్ష)కు హాజరుకావాలని కోరారు. వివరాలకు https://jnbnivas.apcfss.in వెబ్‌సైట్ నుండి పొందవచ్చునని ఆమె తెలిపారు.

మానవ హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారు బుధవారం స్థానిక సర్కిల్ 3 కార్యాలయంలో మానవ హక్కులు- వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం- సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాచార హక్కు చట్టం, వినియగదారుల హక్కులు, గహ హింస, ఆస్తి వివాదాలు, ఉచిత న్యాయ సలహాలుపై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ బోడపాటి దాసు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ 3 విభాగానికి చెందిన మెప్మా రిసోర్స్ పర్సనల్ మహిళా స్వయం సహాక సంఘ సభ్యులు, సిడిఒ ఉమామహేశ్వరి, మెప్మా టెక్నికల్ ఎక్స్పర్ట్ ఫణి కుమార్, సోషల్ వర్కర్లు, ఎన్టీఆర్ జిల్లా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జి.శిరీష, ఏలూరు జిల్లా హెచ్‌ఆర్‌ఎఫ్ ప్రధాన కార్యదర్శి లక్ష్మి పావని, సచిన్ మూర్తులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి : టిడిపి



ఎండిపోయిన పంటలను పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు రైతుల సుభిక్షంగా పంటలు పండించుకుంటున్నారని చెప్పటం విడ్డూరంగాను హాస్యాస్పదంగానే ఉందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రావు విమర్శించారు. బుధవారం సాయంత్రం అవనిగడ్డ మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను వెంకట్రాం గ్రామ రైతులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను అడిగి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గంలో రైతులు సాగునీరు లేక నాట్లు వేసిన ఫలాలు ఎండిపోతుంటే సాగునీరు అందించాల్సింది పోయి రైతాంగం సుభిక్షంగా ఉందని చెప్పడం ఎంతవరకు సబబు అన్నారు. వంతుల వారి విధానం వలన కాలువకు దగ్గర్లోని పొలాలకు మాత్రమే నీరు అందుతుందని దిగువన ఉన్న ఫలాల కు నీరు అందక ఎండిపోతున్నాయి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వంతుల వారి విధానాన్ని వదిలి రైతులకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి దివ్య సీమ రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. తక్షణమే సాగునీరు సక్రమంగా అందించాలని లేనిపక్షంలో రైతులతో కలసి ఉద్యమిస్తామని అశ్వరావు పాలెం సర్పంచ్ పి లంకమ్మ ప్రసాద్ హెచ్చరించారు. నీరు చాలక పొలాలు ఎండిపోతున్న ఇరిగేషన్ అధికారులు కూడా పట్టించుకోవడం లేదన్నారు. పంట బోదులలో ఇంజన్లు పెట్టుకొని ఫలాలు తడుపుకుం దామని రైతులు ప్రయత్నం చేస్తుంటే మైలు జవాన్లు వచ్చి రైతులను అడ్డుకుంటున్నారని అన్నారు. మరో నాలుగు రోజులలో చివరి భూముల వరకు సాగునీరు అందకపోతే రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపడతామని సర్పంచ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పంతాన్ని మురళీధర్‌రావు, మాజీ జడ్పిటిసి కొల్లూరి వెంకటేశ్వరరావు, గ్రామ్ పార్టీ కన్వీనర్ దాసినేని శ్రీనివాసరావు, బచ్చు రఘునాథ ప్రసాద్, ఎలవర్తి ఆది, రైతులు విశ్వనాధుని శంకర్రావు, దాసినేని సంపత్ కుమార్, కటికల బసవరాములు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు అందజేత

ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని నిర్ధేశించుకుని కష్టపడి చదివి ఉన్నతస్థాయికి చేరుకుని తలి తండ్రులు, ఉపాధ్యాయులు, పుట్టిన ఊరికి పేరు ప్రఖ్యాతులు తేవాలని లయన్స్ క్లబ్ జో నన్ చైర్పర్సన్ ఎస్. రామసత్యకిషోర్ అన్నారు. నెప్పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు వందమందికి శ్రీసత్యదేవ ఫైనాన్స్ సహకారంతో ఆర్టీసీ ఉచిత బస్ పాస్ లు బుధవారం పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో శివాలయం చైర్మన్ కుటుంబ రాజు ముఖ్య అతిధిగా పాల్గొని లయన్ల క్లబ్ సభ్యునిగా సత్య కిషోర్ చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారెందరో ఉన్నత స్థాయిలో ఉన్నారని పట్టుదలతో చదివి ప్రయోజకులు కావాలన్నారు. వూర కిషోర్ పాల్గొన్నారు.

న్యూ జనరేషన్ యూనిటీ సేవలు నిరూపమానం

ప్రజాశక్తి.... వన్‌టౌన్ : న్యూ జనరేషన్ యూనిటీ అందిస్తున్న సేవలు నిరూపమానమని ప్రముఖ డాక్టర్ సమరం అన్నారు. బుధవారం న్యూ జనరేషన్ యూనిటీ ఆధ్వర్యంలో విజయవాడ, తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఫౌండర్ గొడ్డంటి.సాయి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో పేద, దీర్ఘకాలిక వ్యాధులున్న చిన్నారులకు ఆత్మీయ చేయూత అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ డాక్టర్ సమరం. పలువురు డాక్టర్స్ ద్వారా పది రకాల పౌష్ఠికాహారం పదార్థాలు గల న్యూట్రీషియన్ కిట్‌ను సుమారు మూడు వందల మందికి(300) ఉచితంగా అందజేయడం జరిగింది. చిన్నారులకు రక్తపరీక్షలు చేశారు. పేద మహిళలకు యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ బాండ్స్ అందించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం, న్యూ జనరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.రాజేశ్వరీదేవి, వైద్యులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేత

ఉంగుటూరు : మండల పరిధిలోని పెదఅవుటపల్లిలోని శ్రీసాయి శ్రీనివాస ప్రాధమికోన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన, వకృత్వ పోటీలు, నిముషం తెలుగులో మాట్లాడడం, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు కెజిఎస్ సాయిబాబ, ప్రభుత్వ రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయురాలు వరలక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'భవిష్యత్తు గ్యారెంటీ'ను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అక్టోబర్ ఒకటో తేదీ నుండి 45 రోజులపాటు 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిశీలకులు పంతాన్ని మురళీధర్ రావు తెలిపారు. బుధవారం అవనిగడ్డ పార్టీ కార్యాలయంలో బాబు షఉరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామ పార్టీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళీధర్ రావు మాట్లాడుతూ 45 రోజులపాటు ఈ కార్యక్రమం జరుగుతుందని, ఇంటింటికి వెళ్లి మేనిఫెస్టో వివరాలను వివరించాలని సూచించారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు ఉందని యువత భవిష్యత్తు ప్రతి ఒక్క పేదవాడికి భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా అనేక అంశాలు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్ష అధ్యక్షురాలు బండే నాగ వెంకట



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు మురళీధర్‌రావు

కనకదుర్గ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి రాఖీలు కట్టి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ కోడూరు మండల పార్టీల అధ్యక్షులు యా సం చిట్టిబాబు, బండే శ్రీనివాసరావు, పార్టీ నాయకులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, చల్లపల్లి ఎంపీపీ కోట విజయ రాధిక, దివి యుగంధరి, మండలి ఉదయభాస్కర్, బం డే రాఘవ పాల్గొన్నారు

వికెఆర్ కళాశాలలో ఇంగ్లీష్ క్లబ్ ప్రారంభం



ఇంగ్లీష్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న వెంకట్, ప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం : ఇంగ్లీషు క్లబ్ అనేది విద్యార్థుల్లో ఇంగ్లీషు ప్రావీణ్యతను పెంపొందించుకోవడానికి ఉపయోగపడే ఒక ప్రయోగశాల అని వి.కే.ఆర్ కళాశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మోటపర్తి, కార్యదర్శి జి.ఎల్.ఎస్. ఎన్ ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వికేఆర్ కళాశాలలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంగ్లీష్ క్లబ్ ను వారు ప్రారంభించారు. అనంతరం ఇంగ్లీషు ప్రావీణ్యతను చాటుతూ విద్యార్థినిలు సకీన, వాసంతి, సాయి వర్షిత, మహేశ్వరీ లు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించారు. విద్యార్థినిలు అనర్గళంగా ఇంగ్లీషులో ప్రాజెక్టుల విశిష్టతను వివరించడం చూసి సంతోషిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరగతి గదిలో ఇంగ్లీషులో మీ నైపుణ్యాలను ప్రాక్టీస్ చేయడం ముఖ్యమని తరగతి గదిలో మీరు తరచుగా ఒక నైపుణ్యం మరియు ఒక అంశంపై దష్టి పెడతారని తెలిపారు. వచ్చే ఏడాది మీ నైపుణ్యాలను ఎలా ఉపయోగించాలో ఒక ఆంగ్ల క్లబ్‌లో, మీరు నిజ జీవితానికి సమానమైన సెట్టింగ్‌లో అనేక విభిన్న నైపుణ్యాలను అభ్యసించే అవకాశాన్ని పొందుతారని వివరించారు. ఇంగ్లీష్ ప్రాధాన్యతను గుర్తించి విద్యార్థులు రాణించాలని సూచించారు. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ..మీ ఇంగ్లీష్ టీచర్ మీ ఇంగ్లీషును అర్థం చేసుకున్నప్పటికీ, మీ ఇంగ్లీష్ క్లబ్ స్నేహితులు మీరు మరింత స్పష్టంగా మాట్లాడాలని మరియు మరింత జాగ్రత్తగా వినాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకులు తేజా కుమారి, జనని పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి



శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతున్న ఎంఎల్ఎ వంశీ

హనుమాన్ జంక్షన్ : యువగళం పాదయాత్ర సందర్భంగా రంగన్నగూడెంలో జరిగిన ఘటనలో ఎస్సీ వర్గానికి చెందిన వారి పై దాడులకు పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గ్రామంలోని బాధితులను పరామర్శించి బుధవారం నిరసన శిబిరం ఏర్పాటు చేశారు. ఇప్పటికే వీరవల్లి పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేసినా నిందితులను ఎందుకు అరెస్ట్ చేయ లేదంటూ ప్రశ్నించారు. టీడీపీ నాయకులు, నారా లోకేష్ ఆధ్వర్యంలోనే దళితులపై దాడులు జరిగినా చూస్తు న్నారని, వారు దళితులకు క్షమాపణ చెప్పాలని వైసీపీ జిల్లా కార్యదర్శి వెలగపల్లి ప్రదీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెం డెం రాంబాబు, అయినంపూడి ఆశీర్వాదం, చౌటపల్లి జెమీ, గొన్నూరు సీమయ్య, తలారి జేమ్స్, తదితరులు పాల్గొన్నారు. రంగన్నగూడెంలో ప్రైవేటు కార్యక్రమానికి వెలుతున్న ఎమ్మెల్యే వంశీ నిరసన శిబిరాన్ని సందర్శించారు. బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-ఉయ్యూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉయ్యూరులో నిర్వహిస్తున్న న్యాక్ సెంటర్లో స్కిల్ హబ్ ద్వారా నిరుద్యోగ యువతకు వత్తి విద్యా కోర్సులలో ప్రవేశాలకు ధరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారి ఎస్.శ్రీనివాసరావు బుధవారం ఓప్రకటనలో తెలిపారు. ఉచిత శిక్షణా కేంద్రంలో అసిస్టెంట్ ఎలక్ట్రిషియన్, అసిస్టెంట్ ప్లంబర్ కోర్సులలో శిక్షణ నివ్వబడుతుందని, 8వ తరగతి, 10వ తరగతి, ఐటీ ఐ, డిప్లమో, ఇంటర్, డిగ్రీ చదివిన నిరుద్యోగ యువకులు అర్హులని ఆసక్తికలవారు పూర్తి వివరాలకు 9392345939, 7661894289, 9290593758 సెల్ నంబర్లలో సంప్రదించ వచ్చని తెలిపారు.

గైర్హాజరైన వైద్య సిబ్బందిపై చర్యలు కోరుతూ లోకాయుక్త ఉత్తర్వులు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో, బోధనా ఆసుపత్రులలో సంవత్సరం పైగా ప్రభుత్వ విధులకు గైర్హాజరవుతున్న 78 మంది వైద్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లుపై తీసుకున్న క్రమశిక్షణాచర్యలపై రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి మెడికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్ (విజయవాడ) డాక్టర్ డి.ఎస్.వి.ఎల్.నరసింహంను నివేదిక కోరుతూ ఉత్తర్వులు జారీచేశారు. ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ రాష్ట్ర లోకాయుక్తకు చేసిన ఫిర్యాదుమేరకు లోకాయుక్త పైఉత్తర్వులను జారీచేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలల్లో, బోధన ఆసుపత్రులలో సంవత్సరం పైగా 78 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్యులు విధులకు గైర్హాజరయ్యారు. వైద్యరంగానికి సంబంధించిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు గైర్హాజరు కారణంగా ప్రభుత్వానికి, ప్రజలకు అసౌకర్యంగా ఉందని, ముం దస్తు శెలవు తీసుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా గైర్హా జరైన వారిపై చర్యలు తీసుకోవాలని లోకాయుక్తా ఆదేశించింది.

పాఠశాలకు రాని విద్యార్థుల వివరాల సేకరణ

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థి పాఠశాలలోనే ఉండాలని బడి బయట తిరగ కూడదని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని పమిడి ముక్కల సచివాలయం సందర్శించి ఎడ్యుకేషన్ వెల్ఫేర్‌తో చర్చించి పాఠశాలకు రాని వారి వివరాలు సేకరించి ఆన్లైన్ చేయించారు. పమిడిముక్కల, తాడింకి, మేడూరులలో కాంప్లెక్స్ సమావేశాల నిర్వహించారు. అనంతరం మండల కాంప్లెక్స్‌ను సందర్శించి కాంప్లెక్స్ సమావేశం గురించి ఉపాధ్యాయులకు వివరించారు. పమిడిముక్కల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కేశవ నారాయణ, సిఆర్ ఎం టి రవితేజ, బిందు, నాగరాణి, శ్రీహరి, రాకేష్, నవీన్ తది తరులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : రాఖీ పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం టీడీపీ పెనలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బోడె ప్రసాద్‌కు ఉయ్యూరు నగరపంచాయతీ 20వ వార్డు కౌన్సిలర్ పంద్రాజు సుధారాణి రాఖీ బందన్ చేసి అన్నా చెల్లెల అనుబంధాన్ని చాటారు. ఈసందర్భంగా ఆయన చేతికి రాఖీ కట్టి నోరు తీపి చేసి ఆశీర్వాదం పొందారు. అన్నా చెల్లెల అనురాగానికి రాఖీ బందన్ ప్రతీక అని నియోజకవర్గంలో ఆడపడుచులకు బోడెప్రసాద్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేసినట్టు ఆమె తెలిపారు.

రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయండి

ప్రజాశక్తి-గుడివాడ : అత్యవసర పరిస్థితుల్లో గర్భిణీకి రక్తదానం చేసి తల్లి బిడ్డల ప్రాణాలు కాపాడిన జనసైనికుడు అభినందనీయుడని, రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు పెట్టుకోవాలని జనసేన నాయకుడు డా॥ మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో చినఎరుకుపాడు గ్రామానికి చెందిన మంగమ్మ కుమార్తె తనూజ గర్భిణి కావడంతో ఆమెకు రక్తం అవసరమవడంతో జనసేన నాయకుడు గాదె చరణ్ రక్తదానం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆర్కె మాట్లాడుతూ యువత లేనిపోని అపోహలు విడనాడి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని కోరారు.

గవర్నర్ చేతుల మీదుగా సత్తార్ ఖాన్‌కు పిహెచ్‌డి ప్రదానం



పిహెచ్‌డి అందుకుంటున్న సత్తార్ ఖాన్

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 39-40వ స్నాతకోత్సవం సంద ర్భంగా యూని వర్సిటీ నుండి పిహెచ్‌డి పొందిన సత్తార్ ఖాన్‌కు గవర్నర్ పట్టా ప్రదానం చేశారు. పిహెచ్‌డి అందుకున్న సత్తార్ ఖాన్ స్థానిక నిమ్రా విద్యా సంస్థల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్‌లో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా నిమ్రా విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు సత్తార్‌ఖాన్‌కు అభినందనలు తెలియజేశారు.

క్రీడాకారునికి అభినందన

ప్రజాశక్తి వత్సవాయి : పుట్టుకతోనే మూగవాడు అయినప్పటికీ క్రికెట్లో తన ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి గ్రామానికి కాకర్లమల్లి మితిన్‌ను ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను అభినందించారు. జగ్గయ్యపేట పట్టణంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను స్వగహంలో జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి గ్రామానికి కాకర్లముడి మితిన్ ఆంధ్రప్రదేశ్ డెఫ్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 22వ తేదీన ఒరిస్సా రాష్ట్రంలో జరగబోయే టి20 నేషనల్ క్రికెట్ ఛాంపియన్ షిప్‌లో సెలెక్ట్ అయిన సందర్భంగా రాష్ట ప్రభుత్వవిప్ జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను మితిన్‌ని అభినందించారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన


మరమ్మతు పనులు చేస్తున్న దృశ్యం

విజయవాడ : మంగళ వారం 29వ తేదీన ప్రజాశక్తిలో ప్రచురి తమైన మురుగు పార డం లేదు అనే శీర్షికన వచ్చిన వార్తకు స్పంద నగా బుధవారం డ్రైనేజీ మన వార్తకు స్పందనగా మరమ్మతు పనులు చేపట్టారు. టీచర్స్‌కాలనీ ఫస్ట్‌లైన్‌లో భవన నిర్మాణం జరుగుతుండగా మెటీరియల్, కంకర, ఇసుక పడి అవుట్‌ఫాల్ డ్రెయినేజీ పూడుకుపోయింది. దీంతో డ్రైనేజీ పారుదల కోసం మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు.


షోరూమ్‌ను ప్రారంభిస్తున్న స్మిత, తదితరులు

నగరంలో తనిష్క్ ఎక్స్‌క్లూజివ్ ఆభరణాల షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : టాటా గ్రూప్‌కు చెందిన అతిపెద్ద ఆభరణాల వాణిజ్య బ్రాండ్ తనిష్క్ షోరూమ్‌ను విజయవాడ నగరంలో బుధవారం ప్రారంభించారు. ఎం.జి.రోడ్డులోని సుదర్శన్ కాంప్లెక్స్‌లో షోరూమ్‌ను తనిష్క్ మేనేజింగ్ డైరెక్టర్ సి.కె.వెంకటరామన్, తనిష్క్ రీజనల్ బిజినెస్ హెడ్ శరత్.ఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆభరణాలు స్వచ్ఛతను అందించడంలో తనిష్క్ అగ్రగామిగా ఉందని తెలిపారు. అన్ని వర్గాల వారికి అనువైన విధంగా వారు కోరిన డిజైన్లలో ఆభరణాలను అందిస్తుందన్నారు. షోరూమ్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని ఉచిత బంగారు నాణెమును ప్రతి కొనుగోలుపై అందిస్తున్నట్లు తెలిపారు. ఈఆఫర్ 30 ఆగస్టు నుండి సెప్టెంబరు 1వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలియచేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో స్మిత, పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

ఆప్కోలో నెలవారీ పొదుపు పథకం ప్రారంభం


ఖాతా పుస్తకాలు అందజేస్తున్న షోరూం నిర్వాహకులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సుదీర్ఘ కాలంగా చేనేత వస్త్రాభిమానుల అభిమానాన్ని సొంతం చేసుకున్న ఆప్కో షోరూమ్‌లలో నెలవారీ పొదుపు పథకాన్ని ప్రారంభించడంతో పాటు 30 శాతం రాయితీపై వస్త్రాలను విక్రయిస్తున్నట్లు ఆప్కో మండల వాణిజ్య అధికారి యస్.రఘునంద తెలిపారు. విజయవాడ ఏలూరు రోడ్డు రామమందిరం వెనుక ఆధునీకరించిన ఆప్కో షోరూంలో బుధవారం డియంఒ రఘునంద నెల వారి పొదుపు పథకాన్ని ప్రాంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాభిమానుల సౌకర్యార్థం ఆప్కో షోరూమ్‌లలో నెలవారీ పొదుపు పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పొదుపు పథకం ద్వారా నెలకు రూ.వెయ్యి చొప్పున 11 నెలలు క్రమం తప్పకుండా వినియోగదారుడు చెల్లిస్తే 12వ నెల వాయిదా రూ.వెయ్యి చెల్లిస్తుందన్నారు. 12 నెలల వాయిదా పూర్తయిన వెంటనే వినియోగదారుడు రూ.17 వేల 100 రూపాయలు విలువ గల ఆప్కో వస్త్రాలను కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించామన్నారు. నెలవారీ పొదుపు పథకం ద్వారా రూ.5 వేల 100 రూపాయలు వినియోగదారుడికి లబ్ధి చేకూరినట్లు అవుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు క్రెడిట్, సేల్స్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన మంగళగిరి, బందరు, రాజమండ్రి, ఉప్పాడ, వెంకటగిరి, మాధవరం, చీరాలలకు చెందిన చీరలు, దుప్పట్లు, టవల్స్, లుంగీలు 30 శాతం రాయితీపై అమ్మకాలకు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. నగరంలోని ఏలూరు రోడ్డు, రామమందిరం వెనుక రోడ్డులో గల ఆప్కో మెగా షోరూమ్‌ను ఆధునీకరించినట్లు తెలిపారు. అనంతరం ఖాతాదారులకు పొదుపు బుక్స్ ను అందజేశారు. కార్యక్రమంలో లో ఆప్కో మెగా షో రూం మేనేజర్ వై. గోపాల కష్ణ సిబ్బంది పి.రేవతి ఏ.రత్నం ఎస్.తేజశ్రీ వినియోగదారులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం...


వైద్య విద్యార్థిని సాత్వికను సత్కరించిన ఫినిక్స్ గ్రీన్‌వ్యాలి ప్రతినిధులు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : స్పోర్ట్స్ కోటాలో ఎంబిబిఎస్ సీటు సాధించి కాటూరి మెడికల్ కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న వైద్య విద్యార్థిని నెప్పల్లి సాత్వికను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ రెడ్‌శాండిల్ ఫామ్‌ల్యాండ్స్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాగభాస్కరరావు మానికొండ అన్నారు. నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా లబ్బీపేటలోని ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ కార్యాలయంలో బుధవారం ఉదయం నెప్పల్లి సాత్వికను శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాత్వికను ప్రోత్సహిస్తూ ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ సంస్థ తరపున రూ.5వేలు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా నాగభాస్కరావు మానికొండ మాట్లాడుతూ, తనకు పెద్దగా చదువు లేకపోయినా విద్యార్థులను ప్రోత్సహించడం తనకు ఎంతో ఇష్టమన్నారు. సాత్విక 7వ సంవత్సరం నుంచి విద్యతో పాటు చెస్ క్రీడలో రాణిస్తూ 15వ ఏటలోనే జాతీయ స్థాయిలో ఆడడం ద్వారా ప్రతిభ కనబరచడంతో పాటు భారతదేశానికి, రాష్ట్రానికి కీర్తిప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయం అన్నారు. తద్వారా సాత్విక ఎంబిబిఎస్ కోటాలోని 16 సీట్లలో ఒక సీటును కేవలం తన ప్రతిభతో కైవసం చేసుకోవడం యువతకు ఆదర్శం అన్నారు. యువత నేడు సెల్‌ఫోన్లు, గేమ్స్‌కు పరిమితం కాకుండా ఎన్నో రకాల క్రీడా రంగాల్లో రాణించడం ద్వారా ఉపాధి అవకాశాలు సాధించే దిశగా కషి చేయాలని నేటి యువతకు సూచించారు. కార్యక్రమంలో సాత్విక తల్లిదండ్రులు వరప్రసాద్, లక్ష్మీ, పలువురు కుటుంబ సభ్యులు, ఫినిక్స్ గ్రీన్‌వ్యాలీ మార్కెటింగ్ సభ్యులు యు.సలోమాన్, డి.నాగేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, టి.పవన్‌కుమార్, రాము, బోసు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలసిన గాంధీ నాగరాజన్


కలెక్టర్ ఢిల్లీరావును కలిసిన గాంధీ నాగరాజన్

ప్రజాశక్తి - భవానీపురం : మహిళల సమస్యల పరిష్కారం కోసం గాంధీనగర్‌లోని ధర్నాచౌక్‌లో తాను తలపెట్టిన నిరాహారదీక్షకు అనుమతి ఇవ్వాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావుకు పశ్చిమ నియోజకవర్గంలోని ఊర్మిళానగర్‌లో గల గాంధీదేశం సోషల వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ విజ్ఞప్తి చేశారు. బుధవారం కళ్లకు గంతలతో కలెక్టర్‌ను కలసిన గాంధీ నాగరాజన్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను చేస్తున్న శాంతియుత పోరాటాన్ని ఆయనకు వివరించారు. మహాత్మాగాంధీని గాడ్సే హత్యచేసిన 30వ తేదీ సందర్భంగా (ప్రతి నెలా) తాను కళ్లకు గంతలతో నిరసన తెలియచేస్తున్నట్లు చెప్పారు. పార్లమెంట్‌లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, మణిపూర్ బాధితులకు న్యాయం చేయాలని తాను నిరసన దీక్ష చేస్తున్నట్లు చెప్పారు. బుధవారంతో ఆయన నిరవధిక నిరాహారదీక్ష 16వ రోజుకు చేరుకోవటంతో స్థానికులు, గాంధీ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నూతన వెంచర్‌ను ప్రారంభించిన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : అతి పెద్ద రియల్ ఎస్టేట్ డెవలపర్‌లో ఒకటైన అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ఇంటిగ్రేటెడ్ వెంచర్లను ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ రాకేష్ రెడ్డి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో మాట్లాడుతూ అపర్ణ సినర్జీ పేరుతో నూతన వెంచర్లను ప్రారంభించామన్నారు. గండి మైసమ్మ వద్ద నిర్మించనున్న హై ఎండ్ గేటెడ్ కమ్యూనిటీ అపార్టుమెంట్ సముదాయంగా తీర్చిదిద్దనున్నామని తెలిపారు. ఇది గేటెడ్ కమ్యూనిటీలో 28.5 ఎకరాల స్థలంలో విస్తరించి ఉందన్నారు. 1251 చదరపు అడుగులు నుండి 2307 చదరపు అడుగులు వరకు విస్తీర్ణం కలిగిఉందని తెలిపారు. అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ తమ కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుండి 65 రెసిడెన్షియల్ ప్రాజెక్టులను విజయవంతంగా ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలకు క్రీడా ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి మైలవరం : జిల్లా స్థాయిలో క్రీడా ఎక్సలెన్స్ అవార్డును మైలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల అందుకున్నట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యులు వెంకయ్య బుధ వారం తెలిపారు. 2022-23 సంవత్సరాల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్థాయిలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎన్టీఆర్ జిల్లా తరపున పోటీపడి తృతీయ స్థానంలో తమ పాఠశాల నిలిచిందన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్రావు లను జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, విద్యాశాఖ అధికారి సివి రేణుక ఈనెల 29 జరిగిన క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రంతో పాటు ఘనంగా సత్కరించారన్నారు.


పుస్తకావిష్కరణలో శర్మ, తదితరులు

'వంశవృక్షం' ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వంశవృక్షం ద్వారా తమ వంశ గత చరిత్ర గురించి తెలుసుకో వడంతో పాటు వారు చేసిన కార్యక్రమాలను తెలుసుకుని స్ఫూర్తి పొందొచ్చని తోమాసి బాలగంగాధర శర్మ అన్నారు. తమ గురించి తర్వాతి తరాల వారికి తెలియజేసేందుకే వంశవృక్షం, గోత్రాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. బాపట్ల వారి వంశవృక్ష అవిష్కరణ మహోత్సవం సత్యనారాయణపురం శంగేరీ పాదుకా క్షేత్రంలో బాపట్ల శ్రీనివాస శర్మ, శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, శ్రీ రమాసమేత శ్రీ సత్య నారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం బాపట్ల వంశవక్షం పుస్కక అవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. బాపట్ల వెంకయ్య 9 తరాలకు సంబంధించిన పత్రాలను ప్రదర్శించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం విద్యుత్ సబ్ స్టేషన్‌లో మాసాంతపు మరమ్మతుల నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఎడి ఇ.కొండలరావు బుధవారం తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 11గంటల వరకు ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలు, తుమ్మలపల్లి గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచి పోతుందన్నారు. మర మ్మత్తుల దష్ట్యా విద్యుత్ సరఫరా నిలిచి పోతుందని, దీనిని విద్యుత్ వినియోగ దారులు గమనించి తమకు సహకరించాలని ఆయన వినియోగదారులను కోరారు.

మొక్కలను సంరక్షించాలి

ప్రజాశక్తి - నందిగామ : మొక్కలు సంరక్షణ చేసి పర్యావరణ కాపాడాలని కాకతీయ అపోలో విద్యా సంస్థలు అధినేత కాపా రవీంద్ర నాథ్ పేర్కొన్నారు. కాకతీయ అపోలో విద్యాసంస్థలలో బుధవారం పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం లో భాగంగా " ఒన్ చైల్డ్ - ఒన్ ప్లాంట్ " అనే మొక్కలు నాటారు. ప్రతి విద్యార్థికి ఒక మొక్కను ఇచ్చి వారితో వారి గహాలలో నాటించి సంరక్షించే బాధ్యత అప్పగించారు. కాకతీయ విద్యాసంస్థల ఛైర్మెన్ కాపా రవీంద్ర నాథ్ , డైరెక్టర్ భారతి , పాఠశాల డైరెక్టర్ కాపా కార్తికేయ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించి 500 వందల మొక్కలు పంపిణీ చేశారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : టిడిపి సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న మొబైల్ అన్న క్యాంటీన్ బుధవారం 50వ డివిజన్‌లోని గొల్లపాలెం గట్టు సాయిబాబా గుడి వద్ద ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొప్పుల గంగాధర్ రెడ్డి, కొప్పుల వెంకట్, సోమి వెంకటేశ్వర్లు, ఈగల సాంబ, ఇస్మాయిల్ షరీఫ్, దంగేటి శివరాం ప్రసాద్, బొక్కం సత్తిబాబు, గుండు సుధాకర్, మాచర్ల నరసింహారావు, శ్రీలం భాస్కర్, బొమ్మిడి రాము, నూర్ ,రాజగిరి అశోక్, తదితరులు పాల్గొన్నారు.